సరోజినీదేవి సందేశం —2-వ పేజీ

గుంటూరు విద్యార్థి కాంగ్రెస్ తీర్మానం —3-వ పేజీ

ఆంధ్రపత్రిక.

స్వాతంత్ర్యోత్సవాలనిషేధం —2-వ పేజీ

కర్నూలుజిల్లాలో ఆహారస్థితి —4 వ పేజీ

The Andhra Patrika, Madras. } Regd. No: 1118. Vol 32. THURSDAY, 9th August, 1945. No. 110. వెల ఒకఅణా. { Founder : K. Nageswara Rao.

ఆగస్టు 17 లోగా రాజకీయ ఖైదీల విడుదల

"యాటంబాంబులు" ప్రయోగిస్తే త్వరలోనే యుద్ధ సమాప్తి

ప్రెసిడెంట్ ట్రూమన్ సూచన

కొత్తరకంబాంబు పరిశోధనల పుట్టుపూర్వోత్తరాలు

(అమెరికాఅసోసియేటెడ్ ప్రెస్)

యుద్ధకాళ "ఆగస్టా" ఆగస్టు 7: కొత్తగా తయారు చేసిన "యాటంబాంబు"ను ప్రయోగించినట్లయితే, జపానుపై యుద్ధం త్వరలో ముగుస్తుందని తాను విశ్వసిస్తున్నట్లు ప్రెసిడెంట్ ట్రూమన్ తెల్పజేశాడు.

ఇతడు యుద్ధకాళ "ఆగస్టా"లో స్వదేశానికి ప్రయాణమై వెళ్లుతున్నాడు. 8-వ తేదీ నాటికి వాషింగ్టన్ చేరుతాడు. పాట్స్‌డాం సమావేశాన్ని గురించి అమెరికన్ ప్రజలకు రేడియోలో సవివరంగా ఎప్పుడు తెలియజేయవలసిందీ తర్వాత నిర్ణయించుకుంటాడు.

ఈసారి టోకియోపై?

టోకియో నగరంపైన గాని, జపాన్ పారిశ్రామిక నగరాలలో మరొకదానిపైన గాని ఈసారి ఈ "యాటం బాంబు"ను మిత్రరాజ్యాలు ప్రయోగించవచ్చునని అమెరికన్ అసోసియేటెడ్ ప్రెస్ విలేఖరి జాన్ హెచ్‌వాటర్ వాషింగ్టన్‌నుంచి తెలియజేస్తున్నాడు.

అతి భయంకరమైన ఈ కొత్తరకం బాంబును ప్రయోగించినట్లయితే, ఏర్పడే ఘోరఫలితాలను గురించి వివరిస్తు అధికార వర్గాలవారే పైవిషయాన్ని తెలుపుతున్నారు. యుద్ధాన్ని త్వరలో సమాప్తి చేయడానికే కాకుండా భావి ప్రపంచ స్వరూప సత్వర నిర్ణయానికి కూడా ఈ బాంబు ఉపకరిస్తుందని అంటున్నారు.

ఈ కొత్తరకం బాంబువల్ల ఎంత ఘోరమైన ఉపద్రవం సంభవించేదీ దృష్టాంత పూర్వకంగా తెలిపి జపానువారికి తగిన హెచ్చరిక చేయడానికే తొలిసారిగా దీన్ని జపాను పట్టణంపై ప్రయోగించడమైనదని కొంతమంది సూచిస్తున్నారు.

హిరోషిమాపై ప్రయోగం

పారాషూట్ సహాయంతో అమెరికన్ విమానం ద్వారా కొత్త "యాటంబాంబు"ను జపానులో హిరోషిమా పట్టణంపై ప్రయోగించినట్లూ, ఆ బాంబు భూమిని తాకకముందు గాలిలోనే పేలినట్లూ ఏజెన్సీ వార్త తెలియజేస్తున్నది. (డోమేఏజెన్సీ జపానువారి వార్తా సంస్థ)

"ఈబాంబు విధ్వంసక సామర్థ్యాన్ని చులకనగా చూడడానికి వీల్లేదు." అని కూడా ఈశ్రవణ రేడియో ప్రకటన తెలుపుతున్నది.

"యాటంబాంబు"కు విశేషమైన విధ్వంసక శక్తివున్నదని డామే ఏజెన్సీ అంగీకరిస్తున్నది. హిరోషిమాపట్టణంలో యీబాంబు పాకిడివల్ల విపరీతమైన నష్టమే

(2 వ పేజీ చూడుడు)

కాంగ్రెస్‌పై నిషేధంకూడా తొలగవచ్చు

నవంబరులో వివిధశాసనసభలకు ఎన్నికలు

ఢిల్లీలో విశ్వసనీయ వర్గాలద్వారా తెలియవచ్చిన విషయం

ఢిల్లీ, ఆగస్టు 7: ఇంకా జెయిళ్లలో నున్న కాంగ్రెసు నిర్బంధితులు యీ ఆగస్టునెల 17 తేదీనగానీ, అంతకు పూర్వం గానీ, విడుదల చేయబడుదురని తెలియుచున్నది.

కాంగ్రెసు నిర్బంధితులను మాత్రమే విడుదల చేస్తాడు. దుష్టకేసులకు వౌజన్యములకు విద్రోహ చర్యలకు శిక్షితులై నిర్బంధవాసములోనున్నవారి విడుదలను ఈ ఉత్తరువులు వర్తించవు.

ఈవిధంగా కాంగ్రెసు నిర్బంధితుల నందరిని విడుదలచేయుటవల్ల దేశంలో తిరిగి అల్లరులు పుట్టకుండా శాంతిభద్రతలకు భంగంలేకుండా తగిన కట్టుదిట్టమయిన ఉత్తరువులు పోలీసుశాఖవారికి అమలు పరచబడును.

స్వాతంత్ర్యవారంలో ముఖ్యంగా అల్లరులు ప్రజాశాంతి భంగము కలుగకుండా జాగ్రత్తవహించవలసియున్నదని వైస్రాయి కార్యవర్గంలో జాతీయ నాయకప్రముఖులనేకి అధికార బాధ్యతలను వహించుటకు వీలుగా విభిన్న పక్షములవారికి ఒడంబడిక కుదురలేదు గనుకను జాతీయప్రభుత్వవర్గము ఏర్పడలేదు గనుకను ప్రజాశాంతి భద్రతల కొరకు దుటకు యీ బందోబస్తులు జరుగవలెను. రాష్ట్రీయ శాసనసభల ఎన్నికలు శీతకాలంలో అనగా నవంబరులోగాని డిసెంబరులోగాని జరుగునని ఢిల్లీలోని ప్రముఖులు అనుకొనుచున్నారు.

ఢిల్లీలో జాతీయ ప్రభుత్వవర్గము ఏర్పడకపోయినప్పటికీ రాష్ట్రాలలో కాంగ్రెసువారు తిరిగి మంత్రివర్గముల నేర్పాటు చేయుటకు ఆత్యంతరము చెప్పరనే నమ్మకముతోనే శీతకాలంలో రాష్ట్రీయ శాసనసభల ఎన్నికలను జరుపనున్నారు. రాష్ట్రాలలో ఎన్నికలు జరుగుటవల్ల స్థిరమైన భవిష్యద్భారతరాజ్యాంగ విధానమును నిర్ణయించుటకు సాధ్యమగునని కాంగ్రెసు కూడా తలంచుచున్నది.

రాజకీయ ఖైదీల విడుదల

రాజకీయ ఖైదీల విడుదల విషయమై రాజప్రతినిధినుండి తుది సమాధానమింకను రాలేదని మౌలానా అజన్‌గారు చెప్పిరి. 'సిమ్లాలో, నాయకుల సభ జరుగుచుండిన సమయమున ఈ సమస్య విషయమై నేను వేవెల్ ప్రభువుతో మాట్లాడియుంటిని. తరువాత మా యిరువురి మధ్య ఉత్తర ప్రత్యుత్తరములు నడిచినవి' అని వారు చెప్పిరి.

మౌలానా అజన్ గారును, ఖాన్ అబ్దుల్ గఫార్ ఖానుగారును నేడు సిమ్లాలో ఒక్కచోట ఉండిరి. పరిహరించ సమస్యలు మున్నగు వివిధ ముఖ్య విషయములను గూర్చి వారు దీర్ఘంగా చర్చించిరని తెలియుచున్నది.

భారత సమస్యాపరిష్కారం

జోహాన్‌స్‌బర్గ్, ఆగస్టు 7: ఘనతవహించిన ఆగాఖానుగారు భార్యాసహితముగా నేడు లాటెంకో మార్కెట్వునుండి జోహాన్‌స్‌బర్గ్ వచ్చిరి. ద. ఆఫ్రికా, ట్రాన్స్వాలు ఇండియను కాంగ్రెసువారును భారత హైకమిషనరు మున్నగువారు వారికి స్వాగత మొసంగిరి.

పత్రికా ప్రతినిధి ఆగాఖానుగారిని దర్శించి మాటలాడగా సంఘర్షణ స్వాతంత్ర్య మొక్కటే భారత స్వాతంత్ర్య సమస్యా పరిష్కారమునకు మార్గమని, స్వాతంత్ర్యమునకు అధినివేశ ప్రతిపత్తికి వైరుధ్య ముండక పోవచ్చునని ఆగాఖానుగారు చెప్పిరి.

భారతదేశము విషయమై బ్రిటిష్‌వారి వైఖరి జాతీయసంఘటనకేతను కేవలము ఒక్కపార్టీకి సంబంధించినది కాకపోవుట చేతను ఇంగ్లండులో బ్రిటిష్ లేబర్ పార్టి జయమునుండి భారతదేశము ఆశించదగినదేమియు లేదని ఆగాఖానుగారు అభిప్రాయపడుచున్నారు.

లీగుకును - కాంగ్రెసుకును యిప్పటికంటె యక్కువ సన్నిహిత సహకార భావముపుండ వీలనునను ఆశను ఆగాఖానుగారు వెలిబుచ్చిరి. అ. ప్రె.

జాతీయ వారోత్సవ నిషేధము

ఆ. కాళేశ్వరరావుగారిప్రకటన

ఏలూరు, ఆగస్టు 8: జాతీయ వారోత్సవ నిషేధాజ్ఞలనుగురించి అయ్యదేవర కాళేశ్వరరావుగారు ఇలా తెలుపుకున్నారు: భారతదేశంలో ఉన్న అధికారవర్గాన్ని కానలేక నిస్సహాయస్థితిలో కొత్త లేబర్ ప్రభుత్వం పడిందని దేశమంతటా జారీఅయిన ఈ నిషేధాజ్ఞలనుబట్టి ఇప్పుడే అనుకోవలసి వస్తున్నది. లేబర్ పార్టీ విషయమై ప్రజలకు ఆశాభంగమైంది. గవర్నర్ల వర్గమే గాంధీ-ఇర్విన్ ఒడంబడికను లోగడ భగ్నంచేసింది. ఖద్దరుమనిషిని నమ్ముకనే పాతపద్ధతివలన లేబర్ ప్రభుత్వం నుంచి ఏమీ సాధించలేరు. కాంగ్రెసు సంఘాలన్నిటిమీదను ఆంక్ష తీసివేసి రాజకీయ ఖైదీలందరిని విడిచి పెయడానికి బదులు మామూలు రాజకీయ సభలనుకూడా నిషేధిస్తున్నారు. కొత్త భారత కార్యదర్శి ఇండియాలో కలిగించుకొని యీ పెరిపనులు వారించకపోతే జాతి గౌరవం కోసం నిషేధాజ్ఞలను ఉల్లంఘించవలసిన విషయము కాంగ్రెసు ఆలోచించుకోవలసి ఉంటుంది.

ఖైదీల నిరశనవ్రత విరమణము

లక్నో, ఆగస్టు 6: లక్నో సెంట్రల్ జెయిలుసందలి 60 మంది రాజకీయఖైదీలు జూలై 31 తేదీన నిరశన వ్రతము ప్రారంభించియుండిరి. వీరు గత రాత్రి మరకులేమియు లేకుండ నిరశన వ్రతమును మానివేసిరని తెలియుచున్నది. తమందరిని ఒక్కచోట పుంచవలెనని, తమకు వడకుట తప్ప మరేపని యివ్వరాదని, వార్తాపత్రిక లివ్వకలెనని, ఇప్పటికంటె మంచిభోజనం పెట్టవలెనని వీరు కోరియుండిరి. ఖైదీలు నిరశన వ్రతము ప్రారంభించిన సంగతి వినగానే నిరశన వ్రతము ప్రారంభించిన ఖైదీలను కలిసికొని మాట్లాడనివ్వవలసినదని మోహన్ లాల్ సాక్సేనాగారు రాష్ట్రీయ ప్రభుత్వము వారికి దరఖాస్తు పెట్టియుండిరి. కాని ఈ దరఖాస్తును ప్రభుత్వమువారు నిరాకరించిరి. అంతట వారు ప్రభుత్వపైఖరిని విమర్శించుచు ప్రకటనచేసిరి. నిరశనవ్రతము మానవలెనని ఖైదీలను కోరిరి. (అ. ప్రె.)

"శరణు వేడడం కంటె జపాన్‌కు గత్యంతరంలేదు"

అమెరికన్ సైనికాధికారుల అభిప్రాయం

లండన్, ఆగస్టు 7: హిరోషిమాపై ప్రయోగించిన కొత్తయాటంబాంబువల్ల కలిగిన నష్టమును తెలిసికోటానికి ప్రపంచము ఆతురతతో నిరీక్షిస్తూ ఉండగా ప్రచండ ధాటికల యీ బాంబులను జపానువారి పెంటనే ప్రయోగించుటకు పథకం సిద్ధమైందని వాషింగ్టన్ నుండి వార్తలు ప్రకటితమైనవి. ఈ కొత్త బాంబులకు సరికావటం మూలాన తమ నగరాలన్నీ నామరూపం లేకుండా పోగలస్థితిని ఎదుర్కొనవలసిన అగత్యం ఏర్పడకముందే మిత్రమండలి త్వరలో జారీచేయనున్న లొంగుబాటు అంత్య సందేశాన్ని అంగీకరించడమా లేదా అనే విషయమును జపాను మరొకతూరి ఆలోచించి నిర్ణయించుకోవడం తప్పదు. శాస్త్రవేత్తలు వర్ణించే విధమున యీ బాంబుకు అదెంతటి విధ్వంసకశక్తి ఉన్నట్టయితే జపానువారు వేమరకుగా లొంగకుండా ఉండలానికి యేమిటిగంగా సాధ్యమనో ఊహించడం కష్టం.

ఇంతకుముందే గొప్ప ప్రేలుడు బాంబుల దెబ్బలవల్ల చాలాభాగంపాడైపోయిన టోకియోనగరం యీ కొత్త "యాటం" బాంబు దెబ్బలకు గురియగునేమోయని భయపడుతూనే జపాను క్యాబినెటు యీవాళ అక్కడ జరిగెను. దేశీయ విదేశీయ వ్యవహారాలు చర్చకు వచ్చాయి. కొత్త బాంబువల్ల కలిగిన నష్టాలకు సంబంధించిన వార్తలనుకూడా నిస్సందేహముగా క్యాబినెటు ఆలోచించియుండును.

కొత్తరకం బాంబులవల్ల అపారనష్టం కలిగిందనిమాత్రం జపాను అధికార ప్రకటనలో తెలుపబడెను. ఈ బాంబులవల్ల కలిగిన నష్టంచూచి యీ బాంబులు బహుశంగా ప్రయోగింపబడి యుండవచ్చునని జపానువారు అంటున్నారు.

ఈబాంబు దోషవిధంగా ప్రయోగింపబడినదనే సంగతిని డోమే ఏజెన్సీ వివరించెను. గాని నష్టాలను తెలుపలేదు.

జపానువారు యీ కొత్త బాంబుకు తగిన ప్రతిక్రియయు కనిపెట్టజాలరని సర్ చార్లెస్ డార్విన్ అనే శాస్త్రవేత్త పలికాడు.

హిరోషిమా మీద యిట్టి బాంబు ఒక్కటే ప్రయోగించబడెనని లండన్ నిపుణులు తెలుపుచున్నారు. రాయిటర్. హిరోషిమాలో 4 1/10 చదరపు మైళ్లు ప్రదేశం ధ్వంసం

గ్వామ్, ఆగస్టు 8: కొత్త "యాటం" బాంబు హిరోషిమా పట్టణంలో 4 1/10 చదరపు మైళ్ల ప్రదేశమును నిర్మూలించినదని ఆ పట్టణం మొత్తం విస్ఫోటనంలో యిది 60 వ వంతు అనీ జనరలుకారల్ స్వాట్జు కార్యాలయంనుండి ఒక ప్రకటన వెలువడెను. ఈ ఫలితం గస్టీ విమానాలు తీసిన ఫోటోయా చిత్రముద్వారా తెలిసిందని ఆ ప్రకటన తెలుపుచున్నది. అయిదు పెద్ద పారిశ్రామిక కేంద్రాలు ఆ నగరంలో ధ్వంసమైనవి. హిరోషిమాలో యీబాంబు తగిలిన స్థలమందు 7½ మైళ్లు ఎత్తున పొగలేచెను. ఆపొగ ఒక పెద్ద కొండలాగా కన్పించెనని వైమానికులు తెలిపారు. (రాయిటరు)

భారత ప్రతిష్టంభనా పరిష్కారము

ఈసారి పూనుకొనవలసిన వారు బ్రిటిష్‌వారు

కాంగ్రెస్ మహాసభాధ్యక్షుని ప్రకటన

సుల్తార్గు, ఆగస్టు 6: సిమ్లాసభ నిష్ఫలమైనది గనుక భారత రాజకీయ ప్రతిష్టంభనాపరిష్కారమునకు ఈసారి పూనుకొనవలసినవారు బ్రిటిషుప్రభుత్వమువారే నని అసోసియేటెడ్ ప్రెస్‌వారితో ముచ్చటించుచు కాంగ్రెస్ మహాసభాధ్యక్షులు మౌలానా అజన్‌గారు చెప్పిరి.

సాంఘికసమస్యను పరిష్కరించుటకు కాంగ్రెస్‌వారు మరల పూనుకొనెదరా యని యడుగగా ఈ సమస్యను పరిష్కరింప కాంగ్రెసువారు సర్వదా ప్రయత్నించుచుండేరనిన్నీ ముందుగూడ తమ చేతనైనదానిని చేయుచురనిన్నీ మౌలానా అజన్ గారనిరి.

ప్రజలఆశల నెట్లు సఫలము చేసెదరో చూచెదము గాక!

బ్రిటిష్ ఎన్నికలవిషయమై ప్రస్తావించుచు మౌలానా అజన్ గారిట్లు చెప్పిరి: "తమకు అధికారము కట్టబెట్టిన ప్రజల ఆశలను బ్రిటిషు లేబర్ పార్టివారు దెట్లు సఫలముచేసెదరో మనం చూడవలసియున్నది. బ్రిటిషు ఎన్నికలకు ప్రాధాన్యము ఎన్నుకొనబడినవారినిబట్టి కలుగుటలేదు. సదరు పార్టీని ఎన్నుకొన్నవారినిబట్టి కలుగుచున్నది." ఇండియా మంత్రిగా పెథిక్ లారెన్సును నియమించినవిషయమై అభిప్రాయము తెలుపవలసినదని కోరగా అంటు విషయమై తాము అభిప్రాయము తెలుపవలసిన సమయమింకను రాలేదని కాంగ్రెస్ మహాసభాధ్యక్షు లనిరి.

భారతసమస్యలచర్చింప ప్రత్యేకకమిటీ ఏర్పాటు

బ్రిటిష్‌ప్రభుత్వం వెంటనే చేయనున్నపని

రాష్ట్రములలో మంత్రివర్గముల నెలకొల్పాలని సంకల్పం

లండను, ఆగస్టు 7: కొత్తగా ఏర్పడిన బ్రిటిష్ కార్మికపక్ష మంత్రివర్గము భారతదేశ సమస్యలను ఇప్పుడు వెంటనే పరిష్కరించుననే ఆశలు ఉన్నాయిగాని ఈ ఆగస్టు మాసంలోనే తత్సంబంధమైన కొత్త ఏర్పాట్లు జరుగుననే వార్త నిరాధారమైనది. ఇంగ్లాండులోని బొగ్గుగనుల పరిశ్రమను, ఉక్కు ఇనుము పరిశ్రమలను ప్రభుత్వ వశమొనర్చుకొనుటనుగూర్చియు, వైల్వేలు వగైరా రహదారీలను గూర్చియు యుద్ధంకోసం సమకూర్చబడిన సంపదలకు ఉద్యోగసంపత్తి అట్టి సైనికులకుతిరిగి జీవనోపాధులను కల్పించుటను గూర్చియు ముమ్మందుగా బ్రిటిష్ మంత్రివర్గం ఆలోచించాలి. బేవిను గారు సూచించినట్లుగా ఇండియా కార్యాలయమును రద్దుచేయు విషయమై తర్వాత ఆలోచింపబడును.

భారతదేశ సమస్యలనుగూర్చి చర్చించు నిమిత్తమై ఒక కమిటీని బ్రిటిషు మంత్రివర్గము ఏర్పాటు చేయుచున్నది. ఈ కమిటీలో కొందరు బ్రిటిషుమంత్రులు మాత్రమేగాక, భారతదేశ వ్యవహార నిపుణులను ఇతరులుకూడ కొందరు ఉంటారు.

భారతదేశాన్ని గూర్చిన ప్రతి సమస్యయున్నూ యీ కమిటీచే చర్చించబడును. కమిటీచేసిన సారాంశ నిర్ణయములను బ్రిటిషు మంత్రివర్గము అటుపిమ్మట పరిశీలించును.

ఇండియాలో రాష్ట్రీయ మంత్రివర్గములను తిరిగి ప్రతిష్ఠించుటకు పూనుకొనుమని తెలియుచున్నది. వైస్రాయిని ఇంగ్లాండుకు ఒక పర్యాయము ఆహ్వానించవలెనా అక్కరలేదా అనే విషయమై బ్రిటిషు మంత్రివర్గం ఆలోచిస్తున్నది.

వైస్రాయి కార్యవర్గమొకటి కొత్తగా తాత్కాలిక ప్రభుత్వివర్గముగా ఏర్పాటు చేయుటకు వైస్రాయి తిరిగి మరొక ప్రయత్నము చేయవచ్చును. సిమ్లాసభ జరుపుటవల్ల భారతదేశ నాయకులను ఒక్కటే కార్యసంకల్పమునకు వైస్రాయి తీసికొనిరాగలిగినాడు. కార్యవర్గములో నియమింపబడగోరుచు కొందరు ప్రముఖులు పేర్ల జాబితా వైస్రాయికి యివ్వబడెను. సదరు జాబితాలోని వారిని వైస్రాయికి తోచిన వారిని కార్యవర్గ సభ్యులుగా నియమించవచ్చునా లేదా అనే విషయమై బ్రిటిషు మంత్రివర్గము ఆలోచించును.

ఇండియాలో బ్రిటిషు హైకమీషనరు ఒకరు నియమింపబడగలరు. ఇండియా ఇంగ్లాండు వర్తక వ్యాపార విషయములను ఇతడు గమనిస్తూ ఉంటాడు. బ్రిటిషు వర్తకులాభ ప్రయోజనములను అతడు గమనిస్తాడు. ఈ వ్యవహారములను ఇప్పుడు వైస్రాయి నిర్వహిస్తున్నాడు. ఇకముందు బ్రిటిషు హైకమీషనరు నియమింపబడినే వైస్రాయికి కొంత బాధ్యత బరువు తగ్గుతుంది. అదిన్నీగాక, ఇతర బ్రిటిషు అధినివేశ రాజ్యాలలోవలెనే ఇండియాలో కూడా బ్రిటిషు కమీషనరు నియమింపబడుటవల్ల భారతదేశానికి ఇతర అధినివేశాలతో సమానమైన హోదాను కల్పించుటకు త్రోవ ఏర్పరచబడమగును.

భారతవర్ష-కార్యదర్శి

లండను, ఆగస్టు 7: ఇప్పటి ఇండియా కార్యదర్శి పెథిక్ లారెన్సునూ, సహాయ కార్యదర్శి ఆర్థర్ హెండర్‌సన్‌నూ తామెదుర్కొనవలసిన క్లిష్ట సమస్యలగూర్చి జాగుచేయకుండా ఆలోచన ప్రారంభించారు. వైట్‌హాల్ ఉద్యోగులు చాలమంది బాంకు సెలవు గడపటానికై లండన్ వదలి వెళ్లిపోయారు; కాని వీరిద్దరుమాత్రం ఆఫీసుపనిలో మునిగిఉన్నారు.

బ్రిటిష్ మంత్రివర్గపు ప్రథమ సమావేశము

లండను, ఆగస్టు 7: నేడు జరుగనున్న ప్రథమ సమావేశానికి రావలసినదిగా ప్రధాని ఆట్లీతన కార్మిక మంత్రివర్గాన్ని మంత్రించాడు.

ఆగస్టు 15 వ తారీఖున జరుగబోయే పార్లమెంటు ప్రథమ సమావేశ తరువాత రాజుగారిచ్చే ఉపన్యాసంతో, ప్రభుత్వము ప్రస్తుత మవలంబించదలచిన కార్యప్రణాళిక విషయమై సంభాషించడానికి వీలుగా, మంత్రివర్గ విశేష విషయమునుగూర్చి ఒక ముసాయిదా తయారు చేసుకొంటారనీ, ఈప్రథమ సమావేశము యొక్క ముఖ్యకార్య మిదేనని రాయిటర్ రాజకీయ విలేఖరి వ్రాస్తున్నాడు.

మంత్రివర్గానికి వివరంగా తనప్లానును తెలపడానికై ఒక ముసాయిదాను ఆట్లీ తయారు చేసికొని ఉన్నాడు. ఈ సమావేశంలో "ఆటంబాంబు" విషయము కూడా చర్చకు రావచ్చును.

ఇప్పుడిచ్చే రూ 12000 జీతము పార్లమెంటు సభ్యులకు చాలమందికి చాలదు లేదనీ, కుటుంబాలను గ్రామ ప్రదేశాలలో ఉంచి తాము లండన్‌లో ఉండవలసినప్పుడు మరీ కష్టమనిన్నీ అనుకుంటున్నారు. జీతం రూ 20000 లకు హెచ్చించడం కాని, అదనపు బత్తా లెక్కువ ఇవ్వడం కాని జరగవలెనని ఒక ప్రతిపాదన ఉన్నది.

క్లెమెంట్ ఆట్లీయొక్క మంత్రివర్గంలోని 20 మంది సభ్యులూ, నేటి రాత్రి, డౌనింగ్‌స్ట్రీట్, 10 లో చాలసేపు సమావేశమైనారు.

అబ్దుల్ గఫార్ ఖాన్ అరెస్టు వివాదం

పంజాబ్‌ప్రభుత్వ స్వసమర్థన: ఆజాద్‌ఖండన

సిమ్లా, ఆగస్టు 7: ఖాన్ అబ్దుల్ గఫార్ ఖాన్‌ను జులై 25-న అరెస్టు చేయనేలేదని పంజాబ్ ప్రభుత్వం ఇవ్వాళ ఒక ప్రకటన చేసింది.

ఖాన్ అబ్దుల్ గఫార్ ఖాన్ ఆటక్ జిల్లాలో అడుగుపెట్టరాదన్న నిషేధాజ్ఞపై లేగిన వివాదము పురస్కరించుకొని ఈ ప్రకటన చేయడమైనది.

ఖాన్ అబ్దుల్ గఫార్ ఖాన్‌ను చాలా మర్యాదగా చూపినట్లు కూడా ఆ ప్రకటనలో ఉంది.

ఖాన్ అబ్దుల్ గఫార్ ఖాన్‌ను ఆటక్ జిల్లాలో అడుగుపెట్టరాదని ఎందుకు నిషేధించవలసి వచ్చిందో ఆప్రకటనలో ఇట్లా వివరించారు: ఖాన్ అబ్దుల్ గఫార్ ఖాన్ జులై 25-న ఆటక్ జిల్లాను సందర్శించతలిచాడనీ, దానివల్ల చాలా బహిరంగ సభలు ఏర్పాటయినాయనీ, వాటికి ఆయన అధ్యక్షత వహిస్తాడనీ ఆ జిల్లా అధికారులకు తెలియవచ్చింది. ముస్లిం లీగువారు కొందరు ప్రతికూల ప్రదర్శనలు చేయడానికీ, నల్లజెండాలు చూపడానికీ సిద్ధపడుతున్నట్లు కూడా తెలియవచ్చింది. ఇవన్నీ జరగనిచ్చినట్లయితే శాంతికి భంగం కలుగుతుందనే ఉద్దేశంతో ఖాన్ అబ్దుల్ గఫార్ ఖాన్ జిల్లాలో ప్రవేశించరాదనీ, ఎక్కడా ఉపన్యసించరాదనీ జిల్లా మేజస్ట్రేటు ఉత్తరువుచేశాడు.

ఖాన్ అబ్దుల్ గఫార్ ఖాన్ పెషావర్ నించి బయలుదేరకముందే ఆయనకు ఈ ఉత్తరువు అందచేశారు. ఆయన జిల్లాలో ఎక్కడా ఉపన్యసించ తలపెట్టలేదని అన్నారు. కాని తాము ఆటక్ వంతెన వద్దకు వచ్చిన రోజు సాయంత్రం వరకూ కూడా జిల్లా మేజస్ట్రేటుకు ఆ సంగతి తెలియచేయలేదు. ఈలోగా కొడవలు జరిగే సూచనలు ఎక్కువైనాయి.

పోలీసువారి సూచన

ఖాన్ అబ్దుల్ గఫార్ ఖాన్ ఆటక్ వంతెనవద్దకు వచ్చేసరికి ఉదయం 11 గంట

(2 వ పేజీ చూడుడు)

సంతాన ప్రదాయిని

మందు ఖరీదు రూ. 3 లు మాత్రమే

వివాహం ఐన తర్వాత చాలాకాలం వరకు బిడ్డలుకలుగని స్త్రీలు మా మందును వరసగా యేడురాత్రులు పుచ్చుకొన్న సంతానవతులగుదురు. 7 రోజులు భర్తసంబంధం లేకుండ మా "ప్రెగ్నాల్" వాడవలెను. 8 వ రాత్రినుండి నియమం అక్కరలేదు.

ఈ మందు వేలమంది స్త్రీలకు సంతానభిక్ష పెట్టింది.

ఒక "ప్రెగ్నాల్" సీసాలో 7 మోతాదులుండును.

వెల రు. 2/8/- పోస్టేజి రు 0-9-0 వేరు.

ఆర్డర్లను యీ దిగువ అడ్రసుకు పంపుకోండి:—

లేడీ డాక్టర్, జెనానా దవాఖానా,

సి. డి. టి. పో. బా. 34, ఢిల్లీ. 1 (2-30)

LADY DOCTOR, ZENANA DAWA KHANA,

C. D. T. Post Box 34, DELHI.

గంటల పంచాంగం

పార్థివ సం॥ శ్రావణ శు॥ ద్వితీయ 1945 సం॥ ఆగస్టు 9 గురువారం
శు॥ ద్వితీయ పూర్తి ముహూ 10-49 వర్జ్యం
వ 10-12 మొ 11-53.
శు॥ ద్వితీయ ఆగస్టు 10 శుక్రవారం
శు॥ ద్వి ఉ 5-57 త్రయోదశి రా 12-24 వర్జ్యం
ఉ 7-18 మొ 9-0 కు.

ఆంధ్రపత్రిక

పార్థివ సం॥ ఆషాఢ బ॥ ద్వితీయ
గురువారము

స్పెయిన్ భవిష్యత్తు

విముక్త యూరోపు దేశములు తిరిగి రాజ్యతంత్రములగునా? బెల్జియం రాజ్యత్రయం భవిష్యత్తు ఏమిటి? బెల్జియం రాజు లియోపాల్డ్ తిరిగి రాజధికారమును పొందగలడా? ఇత్యాది ప్రశ్నలకు అసందిగ్ధమైన ఖచ్చితమైన సమాధానములు దొరకకపోయినప్పటికీ, గ్రీస్, యుగస్లావియా, ఆల్బేనియా, బెల్జియం దేశములలో వెనుకటి ప్రభుత్వ విధానము ఏర్పడగల అవకాశములు అత్యల్పమని గత మూడు నాలుగు మాసముల సంఘటనలు సూచించుచున్నవి. ఇట్టి పరిస్థితులలో స్పెయిన్‌నియంత ఫ్రాంకో తన దేశమును రాజనంతము చేయుటకు తీవ్రప్రయత్నములు జేయుచుండుట విపరీతముగ కన్పించకపోదు.

ఫ్రాన్సు, బ్రిటన్‌ల మూకీభావము వల్లనూ, ఇటలీ జర్మనీల పైచూపు ఖర్చుటువల్లనూ జనరలు ఫ్రాంకో చట్టబద్ధముగ ఏర్పడిన ప్రజాప్రభుత్వమును నిర్మూలించి అధికారములోకి వచ్చియుండెను. ఇటలీ జర్మనీ దేశములు ఇక ఫాసిస్టు ఫ్రాంకోను బలపరచలేవు. ముసోలీనీ, హిట్లరులు ఫ్రాంకోను "అధికారములో నుంచగల శక్తి"లో లేరు.

ఫ్రాన్స్, బ్రిటన్‌లు ఇకముందు వెనుకటి తటస్థవిధానమునే అనుసరించి ఫ్రాంకోకు సంపూర్ణస్వాతంత్ర్యమును ఇవ్వజాలరు. ఫాసిజము నకు అండగానున్న, ప్రోత్సాహించిన పాలకవర్గములు పతనమందినవి. బ్రిటన్‌లోని కార్మిక ప్రభుత్వము ఫ్రాంకో స్పెయిన్‌తో దోస్తీ కలిగి ఉండుట అసంభవము. ఫ్రాన్స్ డిగోల్ ఆధిపత్యమున వాణిజ్య ఒడంబడిక నేర్పరచుకొనుటకు ప్రస్తుతము రాయబారములు జరుపవచ్చును. కాని ఫ్రాన్స్‌లో డిగోల్ ప్రభుత్వ భవిష్యత్తే సందిగ్ధముగా ఉన్నది.

స్పెయిన్‌ను మిత్రరాజ్యములు బహిష్కరించి వెలివేయుచు నాయత్రయము నిర్ణయము గావించిన తదనంతరము ఫ్రాంకో పూర్వము తలెత్తి నిమ్మకు నీరెత్తినట్లు కూర్చొనలేడు. ఇప్పటి ప్రభుత్వము హఠాత్తు స్వచ్ఛమైన ప్రజాప్రభుత్వము ఏర్పడినగాని స్పెయిన్‌కు మిత్రరాజ్యసంఘములో స్థానము లభించదు. ఫ్రాంకో ఈ వాస్తవమును గుర్తించియే ఏదో ఒకవిధమైన ప్రభుత్వమును నెలకొల్పి తన యాధిపత్యములేకుండ మిత్రరాజ్యములను నమ్మించ కృషిచేయుచున్నాడు.

కృత్రిమక్రాంతిని లేవనీసి తన లక్ష్యముల సిద్ధింప చేసికొనుటకు తాపత్రయ పడుచూఉన్నట్లు గత రెండుమూడు రోజులలో వచ్చిన వార్తలు తెలుపుచున్నవి. రాజాస్థాన గల డాన్ జాన్ సైతము ఫ్రాంకో సూచనలను నిరాకరించియుండెను. ఫ్రాంకోపరిపాలన ఫలితముగ ఏర్పడిన విషమస్థితికి తాను బాధ్యత వహింపజాలననీ, ఫ్రాంకో పూర్తిగా వైదొలగిన గాని తాను పరిపాలనా భారమును వహింపననీ ఈతడు స్పష్టముచేసియుండెను. సులభ పరిష్కారమునకు అనుకూలముగా నిట్టి విషమ సమస్యలు నేడు ఫ్రాంకోను ఎదుర్కొనుచున్నవి.

మిత్రనాయకులు ఫ్రాంకో పరిపాలన నిర్విఘ్నముగా మరికొంతకాలము సాగుటకు అంగీకరింతురా? ఫ్రాంకోను తొలగించి అచట స్థిరమైన ప్రజాప్రభుత్వమును నెలకొల్పుటకు వీరెట్టి ప్రయత్నములు చేయుదురు? వీరి పూర్వులు చేసిన మహాపరాధముల సరిచేయుటకు బ్రిటను, ఫ్రాన్సు, అమెరికాలు ఏమి చేయును?

1939 లో ప్రారంభమైనదనే యూరోపు యుద్ధం అంకురార్పణ 1936 లో స్పెయిన్‌లోనే జరిగినది. స్పెయిన్ రణరంగముననే ఇటలీ, జర్మనీల ప్రతిఘటించి ఫాసిజం విజృంభణను అరికట్టియుండిన ఈ రెండవ ప్రపంచసంగ్రామము ప్రారంభమై యుండెడిది కాదని అభిజ్ఞులందరూ అభిప్రాయపడియుండిరి. కాని 1944 వరకున్నూ రష్యావినా మిగత మిత్రరాజ్యములు ఫ్రాంకోయెడల అసాధారణ వాత్సల్యమును ప్రదర్శించియుండెను. స్పెయిన్‌లో ఆహారలేమి ఏర్పడినప్పుడు బ్రిటన్ అమెరికాలు ఆహారపదార్థముల సప్లయి చేసి ఫ్రాంకోప్రభుత్వపతనమును నివారించెను. ఈజిప్టు, టర్కీలను దింపినట్లే స్పెయిన్‌ను ఈ యుద్ధములోకి దింపి ఫ్రాంకోప్రభుత్వమును "పవిత్రం" చేసి ఫ్రాంకో స్పెయిన్‌ను మిత్రరాజ్యాలలో చేర్చుటకు చర్చిల్ ప్రభృతులు విశ్వప్రయత్నములు చేసియుండిరి. తటస్థముగా ఉండి ఇటలీ జర్మనీలకు ఏ విధముగానూ తోడ్పడనని పట్టుబట్టిన స్పెయిన్‌ను నిందించిన చర్చిలు, అక్షరాజ్యాల అనుక్షణం అభినందించుచూ, తన సానుభూతిని ప్రకటించుచున్న ఫ్రాంకోనూ అభినందించుటకు సందేహించలేదు. ఫ్రాంకో దురదృష్టంకొద్ది బ్రిటనులో టోరీ శకము అంతరించినది.

స్పెయిన్‌లో ఫాసిస్టుప్రభుత్వం విరాజిల్లుతూ ఉన్నంతకాలము ప్రపంచమునకు శాంతి లేదనీ, తృతీయ ప్రపంచ సంగ్రామ "ప్రారంభోత్సవము" స్పెయిన్‌లోనే జరుగగలదని అమెరికను సెనెటర్ జాన్ షాఫ్ ఈ మధ్యనే హెచ్చరించి ఉన్నాడు. ప్రజాస్వామికమూ, ఫాసిజము రెండూ ఒకే నోట కాపురము చేయలేవని ఈ నెల 1 వ తేదీన హెరాల్డ్ లాస్కీ ప్రకటించియుండెను. మిత్రనాయకులు స్పెయిన్ పెలివేయడంతో సంతృప్తిచెందిన అసలు సమస్యను పరిష్కరించిన వారు కారు.

ప్రవాసమునందున్న స్పెయిన్ రిపబ్లికన్ పక్షీయులందరూ గత సంవత్సరము నవంబరులో నేటులాస్‌లో సమావేశమై స్పెయిన్‌లో రాజ్యాంగ సంస్కరణకు ఆరుసూచనలను గావించియుండిరి. మిత్రనాయకులు నాటిని అమలుజరుపుటకు యత్నించి అట్లాంటిక్ ప్రణాళికానుసారము స్పెయిన్‌ప్రజల అభీష్టములకు తగ్గట్టు ప్రజాప్రభుత్వమును నెలకొల్పువరకు, బ్రిటిష్ కార్మిక ప్రభుత్వం ఇందుకుపూనుకొనునా?

కొత్త బాంబు

(1-వ పేజీ తరువాయి)

సంభవించిందని కూడా జపాన్ ప్రభుత్వ ప్రకటన తెలియజేసింది. పట్టణంలో అనేక భవనాలు ధ్వంసమైనవనీ, అనేక చోట్ల అగ్ని ప్రజ్వలించిందనీ ప్రకటనలోఉన్నది. జపాను అధికారులు ఈ బాంబుయిక ప్రతిక్రియను ఆలోచిస్తున్నారట.

ఈబాంబు పడితే భూకంపం వచ్చినట్లే!

లండన్, ఆగస్టు7: బ్రిటిషువారు తయారు చేసిన బ్లాక్ బస్టర్ బాంబులో ఈ "యాటం బాంబు" పరిమాణం ఉంటుందని బ్రిటిషు విమాన ఉత్పత్తి శాఖకు చెందిన ఒక వ్యాఖ్యాత తెలియజేశాడు. బ్లాక్ బస్టర్ బాంబు బయపు దా దా పు 6 టన్నులు ఉంటుంది.

ఈ కొత్త బాంబు ఏ ప్రాంతంలో పడితే ఆప్రాంతములో భూకంపం వచ్చినట్లుగా దద్దరిల్లి పోతుందనీ, అక్కడ నామరూపాలేమీవుండవనికూడా ఈ వ్యాఖ్యాత అంటున్నాడు.

కొత్తబాంబు ప్రయోగం: పోప్‌నగర్ ప్రాతికూల్యం

జపానుపై ఈ కొత్త బాంబును ప్రయోగించడం భావ్యం కాదని పోప్‌నగర్ (వాషింగ్టన్) అభిప్రాయపడుతున్నట్లు పోప్‌నగర ప్రతినిధి ఒకడు అమెరికను అసోసియేటెడ్ ప్రెస్ విలేఖరికి తెలియజేశాడు. ఈ విషయంలో పోప్‌వర్గాలవారు స్పష్టంగా ప్రాతికూల్యాన్ని కనబరుస్తున్నారు. భయంకరమైన, అహేతుకమైన మారణహోమకాండలలో ఇది తొలిపెట్టు కావచ్చుననీ, దీని ప్రయోగానికి ఎవరూ హర్షించజాలరని కాథలిక్ మతపీఠంవారు అభిప్రాయపడుతున్నారు.

పోప్‌నగర్‌నుంచి వెలువడిన ఒక బులిటిన్‌లో మాన్సిన్యార్ పకిన్ ఇలా ప్రకటించాడు: "ఈ మారణాస్త్రాన్ని శత్రువుపై ఇప్పటికే ఒకసారి ప్రయోగించారు. ఇట్టి ఘోరాస్త్రాలను సృష్టించడంవల్ల మానవకోటి భవిష్యత్తు ఏమికాబోతున్నదో కదా అని పోప్‌నగర్ విచారపడుతున్నది."

యురేనియం లోహం: అంతర్జాతీయ కంట్రోలు

న్యూయార్క్, ఆగస్టు 7: "యురేనియం" అనేది ఒక లోహం. "యాటం బాంబు" నిర్మాణంలో ఈలోహం ఉపయోగపడింది.

కైస్ యూనివర్సిటీలో ఫిజిక్సు ప్రొఫెసరుగా పనిచేస్తున్న డాక్టర్ ఏ. విల్సన్ ఈ బాంబుని సృష్టించడంలో కొంతవరకు సహాయపడ్డాడు.

ప్రపంచంలో దొరికే "యురేనియం" లోహసంపదను అంతర్జాతీయ యాజమాన్యంకింద వుంచడం అవసరమని ఇతను సూచిస్తున్నాడు. "యాటంబాంబు" నిర్మాణానికి ఈ లోహం ఉపయోగపడడమే ఇతడు ఇలా వాదించడానికి కారణం.

ఈ కొత్తబాంబు సాగించగల విధ్వంసకాండనుగురించి ఇతడు ఇలా తెలియజేస్తున్నాడు: "ఈ బాంబు ఊహాతీతమైన విధ్వంసకాండను సాగించగలదు. ప్రపంచంలో దొరికే యురేనియం లోహాన్ని అంతర్జాతీయ కంట్రోలుకింద వుంచడం అవసరం."

యూదు స్త్రీ మైట్నర్ పరిశోధన ఫలితం

"యాటంబాంబు" ను కనిపెట్టడంలో ఆస్ట్రియన్ యూదుజాతిస్త్రీ లిస్ మైట్నర్ ఏవిధంగా సహాయపడింది ఆమె నేపథ్యగాథ డాక్టర్ జస్టినియన్ గ్రీస్ తెలియజేస్తున్నాడు.

మైట్నర్ వయస్సు 77 సంవత్సరాలు: ప్రఖ్యాత కైజర్ విల్‌హెల్మ్ ఇంస్టిట్యూట్‌కు డైరెక్టర్‌గా పనిచేసింది. 1934 నుంచీ ఆమె రాయల్ స్వీడిషు సైన్స్ అకాడెమిలో భౌతికశాస్త్ర పరిశోధనలు చేస్తున్నది. ప్రస్తుతం స్వీడన్‌లో విశ్రాంతి తీసుకుంటున్నది. గణితశాస్త్రంలోకూడా అందెవేసినదయ్యి. హిట్లర్ నుంచికారంలోకి రాగానే, మైట్నర్ జర్మనీ వదలి పోయింది. జర్మన్ శాస్త్రవేత్తలు హాన్, స్ట్రాస్‌మన్ అనే ఇద్దరు "యురేనియం" అణువును "నేడియం" అణువుగా మార్చడానికి వీలున్నదని కనిపెట్టారు. వారి పరిశోధనలు ఈమె బహుజాగ్రత్తగా గమనించింది.

మైట్నర్, హాన్ ఉద్యోగులూ సన్నిహిత స్నేహితులు.

ఈ పరిశోధన ఫలితాన్ని, దాని అభిప్రాయాన్ని మైట్నర్ తన మేనల్లుడు డాక్టర్ రాబర్ట్ ఫ్రిస్‌కు పంపించింది. డాక్టర్ ఫ్రిస్ 1934 లో కోపెన్‌హాగెన్‌లోని డాక్టర్ నీల్స్ బోర్స్ ఇన్‌స్టిట్యూట్‌లో అసిస్టెంటుగా చేరాడు. డాక్టర్ బోర్స్ ఆస్ట్రేలియాకు వెళ్లిన అవకాశాన్ని తీసుకొని ఫ్రిస్ "యురేనియం" అణువును భేదించడం ఎలాగో పరిశోధనలు చేసి కనిపెట్టాడు.

రేడియం న్యూట్రాన్లను గ్రహించి యురేనియం అణువును పగలగొట్టడానికి వీలవుతుందని 1939 లో డాక్టర్ ఫ్రిస్ తెలుసుకున్నాడు.

600 మిల్లీ గ్రాముల రేడియమును ఉపయోగించినట్లయితే, 20 కోట్ల వోల్టులకు సమానమైన శక్తిని ఉత్పత్తి చేయవచ్చునని ఆ పరిశోధనలవల్ల తేలింది.

1939 లో డాక్టర్ ఫ్రిస్ డెన్మార్కునుంచి ఇంగ్లండు వెళ్లాడు. బర్మింగ్‌హాం, లివర్పూల్ యూనివర్శిటీలలో పనిచేశాడు. 1943 లో బ్రిటిషు పౌరుడైనాడు. అదే సంవత్సరం, అమెరికాకు వెళ్లాడు. అక్కడ యుద్ధపరికర పరిశోధన కర్తలతో చేరి "న్యూ మెక్సికో"లోని "యాటామిక్ లెబరేటరీ"లో పరిశోధనలు చేశాడు.

నీల్ బోర్ కృషి

డేనిష్ శాస్త్రవేత్త నీల్ బోర్ కూడా ఈవిషయంలో విశేష కృషిచేసినాడు. యాటంను భేదించి మహాశక్తిని ఉద్ధరింపజేయడం ఎలాగో అరహస్యాన్ని ఇతడు తన దేశాన్ని ఆక్రమించిన నాజీలకు తెలియకుండా కాపాడుకున్నాడు. నాజీలు తన దేశాన్ని ఆక్రమిస్తున్న సమయంలో ఇతడూ ఇంగ్లాండుచేరాడు. సైన్స్ హాల్ లేబరేటరీకి సంబంధించిన ఒక రహస్యగదిలో ఇతడు నిన్న (ఆగస్టు 7 వ తేది) కరాతన పని తాను చూసుకుంటున్నాడు. పత్రికా ప్రతినిధులెవరూ ఇతడివద్దకు పోకుండా జాగ్రత్తగాపహరా పెట్టారు.

డాక్టర్ బోర్ వయస్సు 60 సంవత్సరాలు. ఇతడి తండ్రి ఆగీబోర్ కూడా ప్రఖ్యాతశాస్త్రవేత్తే, అతడూ "యాటం" శాస్త్ర పరిశోధనలనే సాగించాడు. తన పరిశోధనలు ఇంకా పూర్తికాలేదనీ, పరిపక్వదశకు రాలేదనీ నీల్స్‌బోర్ అభిప్రాయం.

రహస్య ఉత్పత్తి

వాషింగ్టన్, ఆగస్టు 7: దాదాపు మూడు సంవత్సరాలక్రితం పైన్ చెట్ల తోపులతోను, ఓక్ చెట్ల వనాలతోనూ నిండివున్న టెన్నెసీ ప్రాంతంలో ఇప్పుడు అద్భుతమైననగరంఒకటి తయారైంది. దీన్నే 'ఓక్‌రిడ్జి' నగరం అని పిలుస్తున్నారు.

'యాటం బాంబులు' తయారుచేయడానికి కర్మాగారాన్ని స్థాపించబూనుకున్న తర్వాతనే ఇంత పెద్ద నగరం ఇక్కడ ఏర్పడింది. ఈనగరం ఉనికినీ, ఇక్కడ సాగే కార్యకలాపాలను అధికారులు బహు రహస్యంగాపుంచారు. 'మన్‌హాటన్ ఇంజనీరింగ్ మండలం' అని ఒక పురుషపేరుపైతం పెట్టారు. టెన్నెసీమండల నగరంలో ఇప్పుడు ఈ "ఓక్‌రిడ్జి"ది ఏడో స్థానం!

దీనికి సమీపంలోనేవున్న నాక్స్‌విల్ పట్టణప్రజలు "ఓక్‌రిడ్జి ఏ ఏరో కొత్త యుద్ధపారిశ్రామిక కేంద్రంగా అధికారులు చేస్తున్నారని మొదట అనుకున్నారు.

"ఓక్‌రిడ్జి"లో వేలకొద్దీ కార్మికులు పనిచేస్తున్నారు ఒకప్పుడు అరణ్యమయంగావున్న ప్రాంతంలో ఇప్పుడు 10,000 ఇళ్లు, అనేకసినిమాలు హోటళ్లు వెలిసినవి. 'యాటంబాంబు' ఏ విధంగా తయారైందీ అతి రహస్యంగా వుంచారు. కర్మాగారాలలో ఏమి జరుగుతున్నదీ మొదట ప్రజలు ఊహించలేక పోయారు. తాము చేస్తున్న పని ఎందుకు ఉపయోగపడుతుందో, కార్మికులకు సైతం తెలియనివ్వలేదు. ఒక సెయ్యినుంచి సాయుధభటులను కర్మాగారాల చుట్టూతకాపలాపెట్టారు. ఒక బ్రహ్మాండమైన చేలుకు పదార్థ మేదియో స్వష్టికాలోతున్నదని మాత్రమే కార్మికులు అనుకున్నారు. అంతకుమించి వారికేమీ తెలియలేదు.

చిమూరు, అష్టిఖైదీల ఉరి

నాగపురు, ఆగస్టు 7: రాజప్రతినిధి న్యూఢిల్లీలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శుల సభనొకదానిని సమావేశపరిచెను. ఈ సభ ఆగస్టు 14 తేదీన జరుగును. ఈ సభ ముగిసిన తరువాత మిస్టర్ రాజ్ ప్రభుత్వము వారు 7 గురు అష్టి, చిమూరు ఖైదీలను ఉరితీయు విషయమై నిర్ణయము గావించెదరని తెలియవస్తున్నది.

కాంగ్రెస్ సంస్థలపై ఆంక్షలు తొలగించు విషయమునగూడ సదరుసభ సమావేశమైన తరువాతనే రాష్ట్రీయ ప్రభుత్వము నిర్ణయము గావించునని యునైటెడ్ ప్రెస్‌వారికి తెలియుచున్నది.

ఈ పురోభివృద్ధులను యాథార్థ్యపరిశీలనగా మార్చవలెనని కోరుచు ఉరిశిక్షను రద్దుచేయుటకై యేర్పరుపబడిన సంఘాధ్యక్షురాలు శ్రీమతి ఆరుణాయబాయ్‌లు రాజుగారికి, వైస్రాయ్ ప్రభువులకి, ఇండియా మంత్రికి, బ్రిటిషు ప్రభుత్వానికి, రాజప్రతినిధికి మిస్టర్ జిన్నాకు గవర్నరుకు తంతి వార్తలు పంపియున్నది. ఈ ఖైదీలను దయచలగవలసినదని దరఖాస్తులను గూడ ఆమె రాజప్రతినిధికి మిస్టర్ జిన్నాకు గవర్నరుకు పంపియున్నది. (ఎ. ప్రె)

నిషేధాజ్ఞా తిరస్కారము వద్దు

మౌలానా ఆజాద్ తంతివార్త

అలహాబాద్, ఆగస్టు 7: మౌలానా అబుల్‌కలాం ఆజాద్ అలహాబాద్ కాంగ్రెసువారు అధికారుల ప్రత్తరువులను తిరస్కరించి సభలుచేసే విషయములోనూ ఊరేగింపులు సాగించే విషయములోనూ తిరస్కరించవద్దని తెలియచేసినాడు.

అలహాబాద్ సిటికాంగ్రెసు ఎసెంబ్లీ అధ్యక్షుడు బిషంబర్‌నాథ్ పాండే అధికారుల ఉత్తరువులను సంజ్ఞామాత్రముగా తిరస్కరించడానికి కాంగ్రెసు అధ్యక్షుడు ఆజాద్ అనుమతిని కోరుకూ తంతివార్తను పంపించినాడు. అందుకు ఆజాద్ ఈ విధముగా సమాధానము ఇచ్చినాడు.

"మీ తంతి అందింది. సభలూ ఊరేగింపులూ పనికిరావని నిషేధించినట్లయితే నా ప్రకటనలో తెలియజేసినట్లుగా ఆగస్టు 9 వ తేదీన ప్రయివేటుగా జరుపుకోనేది. ప్రస్తుత స్థితిగతులలో అధికారుల ఉత్తరువులను తిరస్కరించడము శ్రేయస్కరము కాదు" అని ఆజాద్ సమాధానముగా తంతి నిచ్చినాడు.

మృతవీరసంస్మరణం పనికిరాదు

లక్నో, ఆగస్టు 8: కాంగ్రెసు అధ్యక్షుడి సూచనలను అంగీకరించి జాతీయవారము జరపదలచినట్లయితే ముందుగా జిల్లా మేజస్ట్రేటుకు వ్రాసి ఆయన అనుమతి పొంది సభలుచేసుకోవచ్చునని లక్నో జిల్లా మేజస్ట్రేటు కాంగ్రెసువారికి నోటీసులు జారీచేయించినాడు.

మృతవీరుల సంస్మరణోత్సవదినము నాడు ఏవిధమయిన ఉత్సవములున్నూ చేయరాదని నిషేధించినారు.

గోరఖుపూరు నిషేధాజ్ఞ

గోరఖుపూరు, ఆగస్టు 7: డిఫెన్స్ ఆఫ్ ఇండియా చట్టము 56 వ నిబంధన ప్రకారము గోరఖుపూరులో సభలూ ఊరేగింపులూ, జిల్లా మేజస్ట్రేటు అనుమతిలేకుండా సాగించరాదని జిల్లా మేజస్ట్రేటు ఉత్తరువులు చేసినాడు. ఇటువంటి ఉత్తరువులు యిటీవలనే ఉపసంహరించడము అయింది. మళ్లీ కొత్తగా యీనిషేధాజ్ఞను అమలుపరిచినారు.

మీరటులో నిషేధాజ్ఞ

మీరటు, ఆగస్టు 7: మీరటు జిల్లాలోనూ మీరటుపట్టణములోనూ డిఫెన్సు ఆఫ్ ఇండియా చట్టము 58 నిబంధన ప్రకారము బహిరంగ సభలు ఊరేగింపులు సాగించరాదని జిల్లా మేజస్ట్రేటు ఉత్తరువులు నిన్న సాయంత్రము చేసినాడు. అట్లా సభలున్నూ ఊరేగింపులున్నూ సాగించదలచుకొన్నవారు ఆ సభలున్నూ ఊరేగింపులున్నూ సాగించడానికి రెండు గంటలు ముందుగా జిల్లా మేజస్ట్రేటు అనుమతిని పొందవలెను.

పాట్నాలో నిషేధాజ్ఞ

పాట్నా, ఆగస్టు 7: డిఫెన్సు ఆఫ్ ఇండియా చట్టముప్రకారము పాట్నాజిల్లాలో ఆగస్టు 9 వ తేదీ లగాయతు 15 వ తేదీవరకున్నూ బహిరంగసభలుగానీ ఊరేగింపులుగానీ ముందుగా జిల్లా మేజస్ట్రేటు దగ్గిరనుంచిగానీ సబ్‌డివిజనల్ మేజస్ట్రేటు దగ్గిరనుంచిగానీ పోలీసు సూపరింటెండెంటు దగ్గిరనుంచికానీ వ్రాతమూలకముగా అనుమతిపొందనిదే సాగించరాదని జిల్లా మేజస్ట్రేటు ఉత్తరువులు చేసినాడు.

సాంఘిక-మత-యింకా యితర సంబంధమయిన సభలు చేయదలచుకొన్నవారు యిరవైనాల్గు గంటలు ముందుగా అధికారుల అనుమతికోసమయి వ్రాసుకోవాలని ఆ ఉత్తరువులో ఉంది.

స్వాతంత్ర్యవారము

గవర్నరులకు సంబంధంలేదు

అలహాబాద్, ఆగస్టు 7. న్యూఢిల్లీలో జరిగిన గవర్నరుల సమావేశమువారు మృతవీర సంస్మరణ దినోత్సవము ఏమాత్రమూ పనికిరాదని ఆజ్ఞాపించినట్లున్నూ ఆ ఆజ్ఞ ప్రకారము ఉత్తరువులు చేసినట్లున్నూ యీ విషయము అలహాబాద్ కాంగ్రెసు ఎసెంబ్లీ అధ్యక్షుడు బిషంబరనాథ్ పాండేతో జిల్లామేజస్ట్రేటు టి. ఎ. క్రాస్లే చెప్పినట్లు అలహాబాదు స్థానిక పత్రికలు ప్రకటించినవి. ఇది అయితాగాక అని జిల్లా మేజస్ట్రేటు టి. ఎ. క్రాస్లే ప్రకటనము చేస్తూ ఈ విధముగా తెలియచేసినారు.

"స్వాతంత్ర్య వజ్రోత్సవ విషయము గవర్నరుల సమావేశములో నిర్ణయించినారని నేను నమ్మను. నేను ఆ విధముగా అనలేదానికి బదులుగా అనలేదేమి యున్నూ నేడు పాండేతో చెప్పియుండలేదు."

పంజాబ్ ప్రభుత్వ ప్రకటన

(1 వ పేజీ తరువాయి)

లయింది. జిల్లాలో ప్రవేశించరాదనీ, అబోటాబాద్ వెళ్లేటట్లయితే జిల్లాగుండా వెళ్ళవచ్చుననీ ఆయనకు తెలియచేశారు. జిల్లాగుండా వెళ్ళనని, జిల్లా దాటి వెళ్లాలని ఆయన పట్టుపట్టాడు. అది వీలు కాదని అక్కడ ఉంచేశారు. ఆయనంతట ఆయనే రోడ్డుపక్కన కూర్చున్నాడు. సివిల్ సప్లయిస్ డిపార్టుమెంటు ఉద్యోగులు కోసమని ఆ పక్కనే ఉన్న డేరాలో ఇష్టమైతే కూర్చోవలసిందని ఆయనతో చెప్పారు. ఆయన అందుకు సమ్మతించలేదు.

ఆ మధ్యాహ్నం ఆయన పోలీసుల కోసం ముల్హిత్‌లో గ్రామానికి వెళతానన్నాడు. పోలీసులు అందుకు అనుమతించలేక పోయారు. కావాలిస్టేషనుకు వెళ్ళవచ్చుననీ, అక్కడ భోజనం దొరుకుతుందనీ చెప్పారు. అందుకు ఆయన సమ్మతించలేదు. డ్యూటీలో ఉన్న సబ్ ఇన్‌స్పెక్టరు తాను భోజనం ఏర్పాటు చేయిస్తానన్నాడు. తాను పొద్దు భోజనంచేశానని, కొంచెం టీ, బిస్కట్లూ కావాలనీ ఆయన అన్నాడు. సబ్ ఇన్‌స్పెక్టరు అవి సప్లయిచేశాడు.

అరెస్టుచేయలేదు

ఖాన్ అబ్దుల్ గఫార్ ఖాన్‌ను అరెస్టు చేయలేదు. సాయంత్రంవరకూ అక్కడ నిలిపివేశారు. సాయంత్రం జిల్లా మేజస్ట్రేటు భా. ర. చట్టం 26 వ నిబంధన 4 వ ఉపనిబంధన ప్రకారం ఆయనను అక్కణ్ణించి తీసుకుపోవాలని నిర్ణయించి, జీపుకు తీసుకోపోవలసిందని ఉత్తరువు చేశాడు. డ్యూటీలో ఉన్న సబ్ ఇన్‌స్పెక్టరే ఆయన్ని పోలీసులారీలో ఖుషాల్గర్ తీసుకుపోయాడు. రాత్రి 10 గంటలకు జాండ్ దగ్గరఆపి, భోజనం ఏర్పాటు చేస్తానని సబ్ ఇన్‌స్పెక్టరన్నాడు. తనకు భోజనం అవసరంలేదనీ, కాసిని చెరాతీలూ, పాలూకావాలనీ ఆయన అన్నాడు. అవి ఇచ్చారు. రాత్రి 11 గంటల ప్రాంతాల ఖుషాల్గర్ చేరారు. పోలీసులతో ఆయన్ని అక్కడ ఉంచడం జరిగింది.

మర్నాడు పొద్దున గఫార్ ఖాన్ రైలు మీద కాంబెల్‌పూర్ వచ్చాడు. ఆయన అటక్ జిల్లాలో అడుగుపెట్టరాదన్న నిషేధం ఇంకా అట్లాగే ఉంది. ముందుకు పోవడానికి ఆయన ఏర్పాటు చేసుకోలేదు. దానిమీదట జిల్లా అధికారులు ఆయన అబోటాబాద్ వెళ్లడానికి ఏర్పాటు చేశారు. మళ్లీ ఒక సబ్ ఇన్‌స్పెక్టరు ఆయన్ని మిలిటరీలారీలో అబోటాబాద్ తీసుకువెళ్లాడు. సబ్ ఇన్‌స్పెక్టరు ఆయనకు తింటానికేమైనా కావాలేమో కనుక్కొన్నాడు. ఏమీ అక్కరలేదని ఆయన అన్నాడు.

అటక్ జిల్లాలో ఉపన్యసించాలని తనకేమీ లేదని గఫార్ ఖాన్ చేసిన ప్రకటన నిజమైనదా కాదా పంజాబ్ ప్రభుత్వం కనుక్కోలేదు. ఏమైనప్పటికీ వాయవ్య ప్రాంతంలో సభలు జరపడానికి ఏర్పాట్లు జరిగాయి. ప్రతికూల ప్రదర్శనలకు కూడా ఏర్పాట్లు జరుగుతున్నట్లు జిల్లా అధికారులకు గట్టిగా తెలియవచ్చింది. ఒక రాజకీయకక్షు ఏర్పాటు చేసిన ప్రదర్శనాలకు ప్రతికూలంగా మరొక రాజకీయకక్ష ప్రదర్శనలను ఏర్పాటు చేయడంవల్ల ప్రమాదం సంభవించడం నిజమున్నూ ఇటీవలే పొయినున్న సంస్థానంలో జరిగిన దానిని బట్టి విదితమౌతున్నది.

గఫార్ ఖాన్ అటక్ వంతెన వద్దకు వచ్చినప్పుడు స్థానికాధికారులు ఆయనకు తమ శక్తివంచన లేకుండా మర్యాదగా చూశారు. తాను పెషావర్ తిరిగి వెళ్లతలచలేదని అబోటాబాదే వదతానని ఆయన అన్నప్పుడు అక్కడకు తీసుకు వెళ్లారు.

ఆజాద్ ప్రకటన

రాష్ట్రపతి మౌలానా అబుల్‌కలాం ఆజాద్ నుల్మార్గ్‌నుంచి ఇట్లా ప్రకటించాడు. ఖాన్ అబ్దుల్ గఫార్ ఖాన్‌ను అరెస్టు చేయలేదనడంలో సంజాయిషీ ప్రకటన ఉద్దేశమేమిటో నాకు బోధపడడంలేదు.

సంజాయిషీ పరిశీలనకు ఒక పోలీసు ఉద్యోగిగఫార్ ఖాన్‌ను అటకాయించారు. ఆయన ముందుకు పోబోగా చుట్టూ పోలీసులు ఆవరణకట్టి నుంచున్నారు. అట్లా ఆయనను కొంతసేపు ఉంచారు.

అనైతికత్వాలు, జిల్లా మేజస్ట్రేటు ఉత్తరువు ప్రకారం గఫార్ ఖాన్ అరెస్టులో ఉన్నట్లు మాకు ఉద్యోగి ఆయనకు చెప్పాడు. అరెస్టు అనేమాటకు వేరే ఉన్న అర్థం ఏమిటో నాకు తెలియదు.

పంజాబ్ ప్రభుత్వం వారిని ఏడేడుపెట్టినా ఒకరికొకరు ఎదురుకాలేదు. ఈ సంఘటన కనుగుణంగా సంవత్సరాలక్రితం ఆరిగినా అస్వాంతరపెట్టబడినవి. ఇటువంటప్పుడు, ఎంతో నెమ్మదిగల వ్యక్తినైనా సహనంకోల్పోయే ఈ ఘటన ఇప్పుడు జరగడం కష్టం. కొంతకాలం వరకూ కాంగ్రెసు ఏదైనా ఉద్యమం ఉద్దేశించడం లేదన్నది తెలియవచ్చింది. ఇప్పుడు పరిస్థితులు పూర్తిగా మారిపోయాయి. వాయవ్య సరిహద్దురాష్ట్రంలో కాంగ్రెసు మంత్రిత్వం నిర్వహిస్తున్నది. రాజనాలను ఉల్లంఘించకుండా కాకుండా, వాటిని కాపాడుతున్నది. ఈ స్థితి గతులలో ఖాన్ అబ్దుల్ గఫార్ ఖాన్ రావడంవల్ల శాంతికి భంగం కలుగుతుందనడం అటకాయింపు అధికారుల అవివేకాన్నే చాటుతున్నది.

అదట్లా ఉండగా, గఫార్ ఖాన్ పట్ల పోలీసువారి ప్రవర్తన మరీ అసహ్యంగా ఉంది. ఒకరోజు రోజల్లా ఆయన్ని నిరాహారంగా ఉంచారు.

ఒక్కవిషయం స్పష్టంగా అర్థమయింది. కేంద్రప్రభుత్వంగాని, రాష్ట్రప్రభుత్వాలుగాని ఎవరైనప్పటికీ ఏదో చేయదలిచినా బహిర్గత అంటూఉంటుందని తెలుపుకోవాలి.

స్పెయిన్లో రాజరికం నెలకొల్పే ప్రయత్నం

జనరల్ ఫ్రాంకోపాటు

పారిస్, ఆగస్టు 7: స్పెయిన్ సింహాసనం మీద ఎవరినైనా ఒకరాజును కూర్చోపెట్టేందుకు జనరల్ ఫ్రాంకోయత్నప్రయత్నం చేస్తున్నాడని స్పెయిన్‌నుంచి గ్రాన్సుకు తప్పించుకువచ్చిన స్పెయిన్ వారి వల్ల తెలుస్తున్నది.

ఫ్రాన్స్ స్పెయిన్ సరిహద్దున ఫ్రేంచి వారు ఎంత బందోబస్తుచేసినా, ఫ్రాంకో అంటే పడని స్పెయిన్‌వారు ఎందరో కొందరు రోజూ ఫ్రాన్సువచ్చివేస్తూనే ఉన్నారు.

13-వ ఆల్ఫాంజో కుటుంబంలో ఎవరూ దొరకకపోయినందున ఆ కుటుంబానికి ప్రత్యర్థులైన కార్లిస్టు కుటుంబంలో ఎవరైనా దొరుకుతారేమోని ఫ్రాంకో ప్రయత్నిస్తున్నాడట.

స్పెయిన్ సింహాసనం తనదని వాదించిన డాన్ కార్లోస్ కొడుకు డాన్ జైమి దొ

వెంటనే కావలెను

ది సేలం ప్రావిడెంటు సొసైటీ లిమిటెడ్, సేలం.

త్రిత గ్రామదుందును దారాత్మైన పరిశుల్లపై ఏజంట్లుగా పనిచేయుటకు అవసరము పలువురిని కలదు. ఫీలు గాని, పుస్తకములాని వెంటనే కావలెను. వివరములకు హెడ్డాఫీసునుగాని, చేర నీవ్ ఏజంటుకుగాని దరఖాస్తు చేయుడు. V. A. మంగ,

నీవ్ ఏజంటు, (S. P. S LTD.)

అయ్యావరం, రాజమండ్రి.

ప్రకటన

ఇందువలన అందరికిని తెలియజేయడ

మేమనగా సవరణ కాబడిన 1920 సం॥ మద్రాసు డిస్ట్రిక్టు మునిసిపాలిటీల ఆక్టు 78 సెక్షన్ క్రింద ఒంగోలు మునిసిపల్ కౌన్సిలువారు తమ నెం 394 రు 31-7-45 తేది గల తీర్మానములో సవరణకాబడిన 1920 సం॥ డిస్ట్రిక్టు మునిసిపాలిటీల ఆక్టు 98 నుండి 106-A సెక్షనులవరకు ఆయా బల్లు, బంతులు, వాహనములమీద యీ క్రింది గూపబడిన రేట్లప్రకారము 1-10-45 తేదినుండి పన్నులను విధించుటకు మా ఉద్దేశమును తెలియపరచియున్నారు. సదరు పన్నులను విధించుటను గూర్చిన, ఆక్షేపణలను, ఏవైన పున్నయెడల, యీ ప్రకటన ప్రచురింపబడిన తేదినుండి ఒకనెల రోజులలోపల తెలియజేయవలసినదిగా కోరనవైనది. నియమితకాలముదాటి వచ్చిన ఆక్షేపణలు ఆలోచించబడవు.

ఆర్డరుమేరకు పన్నుల మ్యాజిస్ట్రేటు పన్ను

1. ఒకటి లేక యెక్కువ జంతువులచే లాగబడుటకు నిర్మింపబడిన నాలుగుచక్రముల బండి రు 10-0-0
2. ఒకటి లేక యెక్కువ జంతువులచే లాగబడుటకు నిర్మింపబడిన రెండుచక్రముల బండి రు 5-0-0
3. బైసికిలు లేక త్రైచక్రికిలు . . రు 2-0-0
4. పసిపిల్లవాని పెరాంబులేటరు లేక త్రోపుడు బండి కానటువంటి ఇతరబండి ... రు 3-0-0
5. ఏనుగు ... ... రు 12-0-0
6. ఒంటె ... ... రు 6-0-0
7. పన్నెండు దెత్తలకు తగ్గియుండని గుర్రము లేక కంచరగాడిద ... రు 6-0-0
8. పన్నెండు దెత్తలకు లోపలవుండు గుర్రము లేక కంచరగాడిద ... ... రు 2-0-0
9. ఆబోతు లేక యెద్దు . . రు 1-0-0
10. దున్నపోతు.... ... రు 1-0-0
11. గాడిద ... ... రు 0-8-0
12. కుక్క ... ... రు 0-8-0
13. పంది ... ... రు 0-8-0
14. మేక ... ... రు 0-8-0
15. బండిపన్ను (కమామిషైని బండి) 4-0-0

(సం.) టి. గోపాలకృష్ణారావు,
కమీషనరు.

1-8-45. మునిసిపల్ ఆఫీసు, ఒంగోలు.

టెండరులు

టి. టి. దేవస్థానములు, తిరుపతి

అచ్చు. డ్రాయింగు, టైప్‌రైటరు, డూప్లికేటరు సామానులతో సహా నేమవరీ సప్లయిచేయుటకు నిర్ణీతఫారములో టెండరులు కోరబడుచున్నవి. 20-8-45 తేదిలోగా కమీషనరు గారికి చేరులాగున టెండర్లు పంపవలెను. టెండరు ఫారములు, యితరవివరములు ఒక రూపాయకు కొట్టించి పొందవచ్చును.

(సం.) ఏ. జయరాం నాయుడు,
కమీషనరు, టి. టి. దేవస్థానములు,
తిరుపతి. (చిత్తూరు జిల్లా)

కావలెను

విశాఖపట్టణం మునిసిపాలిటీ

ఖాయమైన కాంట్రాక్టరీలో రు 22-2/ 2-40 స్క్వేరు మీద బిల్లు కలెక్టర్లు కావలెను. రిటర్నుపైజు కాబడిన సెకండరీ స్కూలులో 3-వ ఫారము ప్యాసైన నగదు సెక్యూరిటీ రు 200/- లున్నూ, తాకట్టు యేమి లేకుండ స్థిరాస్తీమీద గాని స్వంత సెక్యూరిటీమీద గాని అదనముగా రు 1000లు సెక్యూరిటీ యివ్వగలవారే దరఖాస్తులు పెట్టుకొనవలెను. వయస్సు 30 యేండ్లకు మించగూడదు. నిర్ణీతమైన సెక్యూరిటీ యిచ్చినయెడల, పైన తెలిపిన యోగ్యతలు లేనివారును, 30 యేండ్లకు మించినవారును టెంపరరీ వుద్యోగములకు దరఖాస్తులు పెట్టుకొనవచ్చును. దరఖాస్తులు 20-8-45 తేది దాటకుండా చేరునట్లు పంపుకొనవలెను.

(సం) పి. ఎస్. వాసుదేవన్,
కమీషనరు,
విశాఖపట్టణము మునిసిపాలిటి.

టెండరు నోటీసు

మార్కాపురం పంచాయతి బోర్డు దిగువ తెలిపిన రోడ్లు రిపేరిచేయు

టకు 1945-వ సం॥ ఆగస్టు 20-వ తేదిన 4 గంటలలోపల దిగువ సంతకముచేసిన వారికి చేరులాగున సీలు టెండర్లు కోరబడుచున్నవి. టెండరు ఫారముల పూర్తి వివరములు పంచాయతీ బోర్డు ఆఫీసులో ఉదయం 11 గంటల నుంచి సాయంత్రము 5 గంటలవరకు తెలుసుకొనవచ్చును.

టెండర్లు అదేరోజు 4-30 గంటలకు తెరువబడును.

పని వివరము. అంచనా మొత్తం.

1. తిరువీధి బావిరోడ్డు	రు 800
2. జార్జివీధి రోడ్డు	రు 560
3. దేవాలయమువీధి రోడ్డు	రు 480
4. బంగారమ్మవీధి రోడ్డు	రు 490
5. కాకవీధి రోడ్డు	రు 200
6. అల్లువీధి రోడ్డు	రు 250
7. చాకలివీధి రోడ్డు	రు 300
8. ముద్దులేటికొట్టివీధి రోడ్డు	రు 140

పంచాయంబోర్డు ఆఫీసు, మార్కాపురం. 5-8-1945. } వి. నరసింహయ్య, ఎగ్జిక్యూటివు ఆఫీసరు.

కాంతరిడైన్
తలనూనె

మేలయిన తలనూనె

వెంట్రుకలకు మంచిటానిక్. దానిని వాడినచో చుండ్రు, వెంట్రుకలు వలచనబడుట, అకాలములో తలనెరయుట, ఆగును. తదితర తల చర్మము, వెంట్రుకల జబ్బు లన్నిటిని పోగొట్టును.

BENGAL CHEMICAL
కలకత్తా :: బొంబాయి.

మదరాసు యేజంట్లు :
ఎన్. దేశాయ్ గౌండర్ & కంపెనీ,
41, బందరు వీధి, మదరాసు.

1942 ఆగస్టు తీర్మానము సుస్థిరము

డా॥ పట్టాభి సీతారామయ్యగారి ప్రకటనకు ధన్యవాదములు

గుంటూరుజిల్లావిద్యార్థికాంగ్రెస్ రెండోమహాసభ తీర్మానాలు

గుంటూరు, ఆగస్టు 5: "1942 ఆగస్టు సందర్భములో విద్యార్థి కాంగ్రెసు ఉద్ధవించి స్వరాజ్యం కోసము పాటుబడుతున్నది. కాంగ్రెస్ నాయకుల నీడనే యీ సంస్థ పనిచేస్తుం" దని నిన్న సాయంత్రము హిందు కాలేజీ హైస్కూలు ఆవరణలో గుంటూరు జిల్లా విద్యార్థి కాంగ్రెసు రెండో మహాసభాధ్యక్షత వహిస్తూ జి. రవీంద్ర వర్మగారు ఉపన్యసించారు.

సభకు 145 మంది ప్రతినిధులు విచ్చేశారు. ఉన్నవ లక్ష్మీనారాయణ, మద్దిపాటి వెంకటరంగయ్య, ఉప్పుటూరి పున్నారావు, శరణు రామస్వామి చౌదరి, నేతి చలపతి, షేక్ గాలీబ్ సాహెబు, మాడభూషి వేదాంత నరసింహాచార్లు మున్నగు పురప్రముఖులు వచ్చారు. విద్యార్థులు సమ్మర్దంగా వచ్చారు.

శారదా నికేతనం విద్యార్థినులు జాతీయ గీతములు పాడారు. డాక్టరు పట్టాభి, అయ్యదేవర కాళేశ్వరరావు, టంగుటూరు ప్రకాశం పంతులు, నెల్లూరి వేంకటరామనాయుడు మున్నగువారును ట్యూటికొరిన్ విద్యార్థి కాంగ్రెసువారును సభజయం కోరుతూ పంపిన సందేశాలను చదివి వినిపించారు.

ఆహ్వాన సంఘాధ్యక్షుడు యన్. సి. గంగిరెడ్డిగారు ఉపన్యసిస్తూ 1942 ఆగస్టు సందర్భమున విద్యార్థి కాంగ్రెసు లేవిధంగా ప్రవర్తించినది వివరిస్తూ ప్రాణమిచ్చిన విద్యార్థి వీరులకు జోహారులన్నారు.

తర్వాత శ్రీ యస్. వి. రంగాగారు సభను ఉపక్రమిస్తూ రాష్ట్రీ, దేశ, అంతర్జాతీయ విషయాలపై దీర్ఘోపన్యాసం చేశారు. గాంధీతత్త్వము సర్వసౌఖ్యనిర్వాహకము, పీడితప్రజలకు పెట్టుగాయకము, కార్మిక కర్షక ప్రజారాజ్య స్థాపకము కనుక విద్యార్థులు దీనినే అవలంబించవలెనని హెచ్చరించారు. విద్యార్థులు విద్యార్థి కాంగ్రెసును బలపరచి నిర్మాణ కార్యక్రమం అనుసరించవలెనని రంగా గారు చెప్పారు. (ఆంధ్రా సర్క్యులరును సరించిన వీరి ఉపన్యాసభాగము 6 తేదీ సంచికలో అచ్చుపడినది.)

1942 ఆగస్టు తీర్మానమును ఉపసంహరించుకో నక్కరలేదని సభాధ్యక్షుడు రవీంద్రవర్మగారు ఉపన్యాస క్రమంలో వెల్లడించారు. విద్యార్థి కాంగ్రెసు కార్యక్రమము వివరిస్తూ నిర్మాణ కార్యక్రమమును పూర్తిగా ఆచరించవలె నన్నారు.

తీర్మానములు

దివంగతులగు బ్రహ్మప్పడి హనుమంతరావు, ఘంటాపూడి సుబ్బారావు, బి. జగన్మోహనరావు, బీగం ఆజాన్, కస్తూర్బా, దండు నారాయణరాజు, మహాదేవ దేశాయి మున్నగు మహనీయులను స్మరించారు.

ఆంధ్ర సర్క్యులరు

1942 ఆగస్టు సందర్భమును గూర్చి శ్రీ॥ పట్టాభిగారు చేసిన ప్రకటనకు సన్నవారు వారిని అభినందిస్తూ ఆగస్టు ఉద్యమమును ఖండించిన వారిని గర్హించారు.

విద్యార్థులు జాతీయ పతాకమునే తమ జండాగా గ్రహించి, హిందూస్తానీ నేర్చుకొని, నిర్మాణకార్యక్రమం నిర్వహించాలని హెచ్చరించారు.

ఆంధ్రరాష్ట్రానికి వేరే యస్. యస్. యల్. సి. బోర్డు ఉండాలి. ఆంధ్ర దేశానికి ఇంజనీరింగు కాలేజి అవసరమునని తీర్మానించారు.

అనంతరం ఎన్నికలు జరిగినవి. జి. నారాయణప్పగారు అధ్యక్షుడుగ, కే. బాలిరెడ్డిగారు ఉపాధ్యక్షుడుగ, యం. వెంకటేశ్వర్లుగారు ప్రధాన కార్యదర్శిగా, సి. హెచ్. లక్ష్మయ్యగారు సంయుక్త కార్యదర్శిగా ఎన్నికలు జరిగినవి.

ఆయుర్వేదం భవిష్యత్తు

తెనాలి, ఆగస్టు 2: స్కూల్ ఆఫ్ ఇండియన్ మెడిసిన్ ప్రిన్సిపాల్ డాక్టరు యం. పరాంకుశంగారు ఇక్కడి డా॥ మంతెన రామరాజుగారి చికిత్సాలయం దూరవచ్చిన సందర్భమున డా॥ మోటుపల్లి నరసింహారావు నాయుడుగారి అధ్యక్షతన బహిరంగసభ జరిగినది. ఆయుర్వేద వైద్యులు పలువురు సభకు వచ్చారు. డా॥ పరాంకుశంగారు ఆయుర్వేదం భవిష్యత్తునుగురించి ఉపన్యసించారు. డా॥ మంతెన రామరాజుగారు మంతెన వారి పాలెంలో నిర్మించిన రు 50 వేల కిమ్మతుగల రసాయనశాలను యుద్ధానంతర పునర్నిర్మాణ సందర్భమున ఆయుర్వేదాభివృద్ధికై సర్కారువారికి యిస్తామన్నారు. పరాంకుశంగారి గౌరవార్థము రామరాజుగారు రాత్రి విందుచేశారు. వెయిలులో పరాంకుశంగారు మద్రాసు వెళ్లిపోయారు.

మదరాసు పరిశ్రమలశాఖ డైరక్టరు కార్యాలయం ప్రొవిడెన్సీ కాలేజి ఆటస్థలములందు నూతనభవనములకు మార్చబడింది. వెల్సురోడులో మండిగాని, విక్టోరియా హాస్టలు రోడునుండిగాని పోవచ్చును.

ఆంధ్రదేశంలో 1942 సంఘటనలు

పోలీసు అత్యాచారాల నివేదిక తయారుచెయ్యాలి

కాంగ్రెసువారికి శ్రీ ప్రకాశంగారి విజ్ఞప్తి

చెన్నపురి, ఆగస్టు 7: ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సంఘాధ్యక్షులు శ్రీ టంగుటూరి ప్రకాశంపంతులుగారు కిందివిధంగా ప్రకటిస్తున్నారు:

1942 ఆగస్టు 9 తేదీన అఖిలభారత కాంగ్రెసు సంఘసమావేశము ముగియక పూర్వమే గాంధీజీ మొదలైన దేశనాయకులను నిష్కారణంగా ప్రభుత్వంవారు నిర్బంధించటంవల్ల యావద్భారత దేశంలోను, ఆంధ్రదేశంలోనూ గూడా ప్రజలు కొన్ని దౌర్జన్య చర్యలుచేసిన సంగతి జగత్తుకంతటికీ తెలిసినదే. ఆకాలంలో పోలీసుల అత్యాచారాలు మితిమీరినవనీ, ఎంతోమంది ప్రాణాలు కోల్పోయినారనీ ఏ ఆధారంలేకుండానే చాలామందిని జైళ్లకు పంపించారనీ మేము వింటున్నాము. 1942 ఆగస్టులో కాంగ్రెసునాయకులు అరెస్టు అయినదిమొదలుకొని, ఆంధ్రరాష్ట్రంలో ప్రతిజిల్లాలోనూ ఏమేమి సంఘటనలు జరిగినది, పోలీసు అత్యాచారాలకు ఎంతమంది ఏఏవిధంగా గురి అయినదీ, ఎంతమందిప్రాణాలు కోల్పోయినదీ, విచారణలేకుండా నిర్బంధంలో యెందరిని ఉంచినదీ, విచారణచేసి యెందరికి శిక్షలు వేసినదీ, వారిపేర్లు, ప్రస్తుతస్థితీ, వారి కుటుంబాల అవస్థలూ అన్నీ ఒక జాబితా తయారుచెయ్యాలి. ప్రస్తుతము విడుదల అయినవారి వివరాలు, ఇంకా నిర్బంధంలో ఉన్నవారి వైనమూ కావాలి. ఎవరెవరినైనా ఏ నిందలూ, ఆరోపణలూ, అభియోగాలు చేసినట్లయితే, వాటి ఫలితాలు గూడా తెలపాలి. ఇది సాధ్యమైనంతవరకూ సమగ్రంగా ఉండాలి. ఆయా జిల్లాలలోని, కాంగ్రెసు అసెంబ్లీల సభ్యులూ, కాంగ్రెసువారు, ఈ నివేదికలు తయారుచేసి రాష్ట్ర కాంగ్రెసు అసెంబ్లీ కార్యాలయానికి పంపించాలి. ఈపని సాధ్యమైనంతత్వరలో ముగించాలి. వీటి ప్రతులు కాంగ్రెసు పైఅధికారులకు గూడా పంపటానికి వీలుగా, వివరాలు, తెలపాలి. కాంగ్రెసు వారంతా గూడా ఈనివేదిక తయారుచెయ్యటానికి సాయశక్తులూ తోడ్పడాలని విన్నవిస్తున్నాను.

జాతీయవారం హెచ్చరిక

బదరాసు జిల్లాకాంగ్రెసు అసెంబ్లీ అధ్యక్షులను నంటూరు నరసింహారావుగారును, కార్యదర్శి ఐ. శివమూర్తిగారును, ఆగస్టు 9-వ తేదీనుండి జాతీయవారం జరుపవలసినదిగా ప్రజలను హెచ్చరించుచు ఒక ప్రకటన గావించిరి. 1942 ఆగస్టు 9 న దేశంకొరకు త్యాగంచేసిన వారందరిని స్మరించి, వారిని గౌరవించుటకై యీ వారమునందు అందరం, నూలు వడకడం, జాతీయస్వతంత్రతకొరకు నమస్కారం చేయడం మున్నగు నిర్మాణ కార్యక్రమమును అనుసరించుట మనవిధి యని సూచించిరి.

ఈ. వేణుగోపాలరెడ్డిగారి విన్నపం

చెన్నరాష్ట్రీకిపాను కాంగ్రెసు కార్యదర్శి, నెల్లూరుజిల్లా కాంగ్రెసు కమిటీ ప్రెసిడెంటు, అయిన వేణుగోపాలరెడ్డిగారు, ఆగస్టు 9 వ తేదీన దేశస్వాతంత్ర్య పోరాటమున ఆహుతులయినవారి జాతీయ వీరుల త్యాగమును కొనియాడుటకు, కాంగ్రెసు అధ్యక్షులు ఆజాదుగారు సూచించిన మేరకు అందరు జాతీయవారం జరుపవలసిందిగా విన్నపం ప్రకటించిరి.

భారత విద్యార్థి కాంగ్రెసు

చెన్నపురి, ఆగస్టు 7: విద్యార్థి కాంగ్రెసు యూజమాన్యాన గోఖలే హాలులో నిన్న సాయంత్రం బహిరంగసభ జరిగింది. శ్రీ రామరాజనాదార్, ముత్తుగంగ మొదల్యారు, శక్తివత్సలం, అన్నామలై పిళ్లై, గ్రామణి, ఒరీసుల్లాగారలు కాంగ్రెసువారిలో ఏకీభావ ఆవశ్యకతను తెలిపారు.

శ్రీ శేషచంద్రబోసును విడుదలచెయ్యాలనీ, రాజకీయ ఖైదీల కుటుంబాలకు, నిధిని సేకరించాలనీ, నెహ్రూనిధి పోగు చెయ్యాలనీ తీర్మానించారు.

* * *

ఆదివారంనాడు బ్యూరిపాడు సందు ఒక మిలిటరీవారి ఎడ్లకాంపేరి దెబ్బవుగట్టు నకు దీలాని, బోర్డు పడెను. నడుస్తున్న ఒకను గాయపడెను. లారీలో నొకడు చనిపోయెను. మిగిలినవారు చికిత్స పొందుచున్నారు.

* * *

నాగంపూడంలో చెట్టుమీదనుండి పడిపోయిన కన్నయ్యరెడ్డి అనువాడు జనరలు ఆస్పత్రిలో ఆదివారంరాత్రి చనిపోయెను.

వైమానిక శిక్షణ

ఆంధ్రవిశ్వవిద్యాలయంలో రెండోజట్టు తరఫీదు

గుంటూరు, ఆగస్టు 4: ఆంధ్రవిశ్వవిద్యాలయం ఆవరణలో నిన్న సాయంత్రము (ప్రకృత) వైస్‌ఛాన్సెలర్ లక్కరాజు సుబ్బరావుగారి అధ్యక్షతన జిల్లా జడ్జి పి. రామకృష్ణన్‌గారు వైమానికాభ్యాస తరగతి (రెండో పరంపర) ప్రారంభించారు. అధ్యాపకులు, ఇతర ప్రముఖులు పలువురు సభకువచ్చారు.

ఇకముందు భారతీయులనే వైమానికులుగా తరఫీదుచేసి ఉద్యోగులుగా నియమించడ మనునని ప్రభుత్వము వారు ప్రకటన చేసిన సంగతి ప్రస్తావిస్తూ లక్కరాజు సుబ్బారావుగారు తేనీటి విందు తర్వాత మాట్లాడారు. ఈసారి 110 మందికి 42 మందిని విద్యార్థులుగా తీసుకోవడ మైనది. కొందరికి కేవలము లోకజ్ఞానమే లేదు. విద్యావేత్తలు యీ లోటు తీర్చవలెనని సుబ్బరావుగారన్నారు.

పి. రామకృష్ణన్‌గారు ఉపక్రమిస్తూ విద్యార్థులకు లోకజ్ఞానం లేకున్నా రాజకీయ పరిజ్ఞానం హెచ్చుతున్నట్లు కన్పిస్తున్న దన్నారు. ఇది అనవసరము, లోకజ్ఞానము అవసరమన్నారు. రాజకీయ కక్షలు విద్యార్థులలో బయలుదేరడం మంచిది కాదన్నారు. ఈ యుద్ధంలో విమానమే ప్రధానము, విమానబలం కలవారే జయించారు, జయిస్తారుఅని చెప్పారు. దక్షిణ భారతంనుంచి యుద్ధానికి పోయినవారు వీరప్రతిభలు గనపించారు కనుక అన్ని యుద్ధశాఖలలోను వారికి ఉద్యోగ పదవు లివ్వాలన్నారు.

విద్యార్థులకు కొందరికి లోకజ్ఞానం అవసరమని లక్కరాజు సుబ్బారావుగారు చెప్పినమాటకు జవాబు చెప్పవలసివున్నదని డాక్టర్ సూరి భగవంతంగా దన్నారు. కళాశాలలలో వందలాది విద్యార్థులు ఎక్కువగా ఉన్నందున ప్రధానోపాధ్యాయుడుగానీ, యితరులుగాని ప్రతివిద్యార్థి విషయము శ్రద్ధగా కనుక్కునే వీలులేదు. అసలు లోపము విద్యావిధానంలోనే ఉన్నదన్నారు. ఏమేటా వైమానిక శిక్షణకు కళాశాలలనుండి 200 మందిని పంపితే ఏ పాతికమందినో తీసుకుంటున్నారు. ఇది నిరుత్సాహకరంగా ఉన్నది. భారత వైమానిక శాఖవారు దక్షిణాదివారిని ఎక్కువమందిని తీసుకోవలెనని భగవంతంగారు కోరారు.

లక్కరాజు సుబ్బరావుగారి అంత్యోపన్యాసంతో సభ ముగిసినది.

హైదరాబాదుకు మరొక కాలేజి

హైదరాబాదు, ఆగస్టు 2: విద్యార్థులకు వీలుగా నిజాం విద్యాశాఖవారు ఇప్పటికున్న రెండు ఇంటర్మీడియట్ జూనియర్ కాలేజీలకుతోడు దారుల్ ఉలూమ్ అనే హైస్కూలును ఇంటర్మీడియట్ కాలేజీగా వృద్ధిచేశారు: ఫారసీ, అరబ్బీ, ఉరదూ భాషలను, ఇస్లాంమత జ్ఞానము నేర్చుకొనే విద్యార్థులకోసం ఇది ఏర్పాటైనది. లోగడ రెండు కాలేజీలలో ఒకదానిలో చరిత్ర, ఆర్థిక శాస్త్రములకుతోడు ఆంధ్ర, కన్నడ, మహారాష్ట్రీ భాషలను నేర్పుతున్నారు. ఇపుడు మూడు కాలేజీలలోను జూనియర్ ఇంటర్మీడియటులో వెయ్యిమంది విద్యార్థులకు ప్రవేశం లభిస్తున్నది.

నిజాంరాజ్య పరిశ్రమాభివృద్ధి

హైదరాబాదు, ఆగస్టు 5: హైదరాబాదు డిఫెన్స్ కౌన్సిలు సమావేశములలో జులై 25 సాయంత్రం సమావేశమైనపుడు కార్యనిర్వాహకవర్గ అధ్యక్షుడు చత్తారి నవాబుగారు ఒక ప్రశ్నకు బదులు చెబుతూ, యుద్ధానంతరంకూడా పరిశ్రమలు వర్ధిల్లేలాను ప్రభుత్వంవారు ప్రవర్తిస్తున్నారన్నారు. ఇందుకై పరిశ్రమలశాఖ డైరెక్టరు బ్రిటన్ అమెరికాలకు పోయి అభివృద్ధి ఉపాయముల నన్వేషింపగలరనియు, నూరుమంది విద్యార్థులకు జేబుబత్తెములిచ్చి విదేశాలలో ఉన్నత విద్యాభ్యాసానికై పంపనున్నామనియు తెలిపారు.

పుసులూరి కాల్పులు

చీరాల, ఆగస్టు 5: పుసులూరు నుంచి మోటారుకారు స్టేషనుకు రెండు గాయాలతో వచ్చి సర్కారీ వైద్యాలయంలో చేరాడు. ఆ వూరి అల్లరులకు "పూడుపు పంచాయతీ బోర్డుఎలెక్షన్లను బట్టి 10 సంవత్సరాలనుంచీ ఏర్పడిన పార్టీ తగాదా తేనని వాకబు మీద తెలుస్తున్నది.

గాంధీజీకి కోటిగజాల నూలు కానుక

కృష్ణాజిల్లా కాంగ్రెస్ ఎసెంబ్లీ కార్యదర్శి కలసాని సూర్యప్రకాశరావుగారు ఇలా వ్రాస్తున్నారు:

గాంధీజీ జన్మదినోత్సవ సందర్భంలో జిల్లా కాంగ్రెసువారు తరఫున గాంధీజీకి కోటి గజాల నూలు సమర్పించాలని ప్రతిజ్ఞ చేశారని సుబ్రహ్మణ్యంగారు సంకల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లావారు అందరూ పాల్గొని, వారికి తోడ్పడగోరుతున్నాము. కోటిగజాలనూలూ పెట్టాంబరు ఆఖరువారంలోగా జిల్లా కాంగ్రెసు అసెంబ్లీ కార్యాలయానికి పంప ప్రార్థిస్తున్నాము.

ఆంధ్రబ్యాంక్ లిమిటెడ్.

స్థాపితము. 1923

నోటీసు

ఆంధ్రబ్యాంకు లిమిటెడ్. డైరెక్టరులు ది 30-6-45 న అంతమైన. అర్ధసంవత్సరమునకు సాలుసరి 6% రేటున ఇంటెరిం డివిడెండును, 2% మొత్తమునకు బోనసును డిక్లేరు చేసియున్నారు. ది 4-8-45 నాడు రిజిస్టరులో పేర్లుండిన మెంబర్లు ఈ డివిడెండు బోనసును పొందగలరు. బ్యాంకు షేరు ట్రాన్స్‌ఫరు పుస్తకములు ది 6-8-45 నుంచి 13-8-45 వరకును (8 రోజులు) మూయబడియుండును. (బోర్డువారి అనుమతిని)

మచిలీపట్టణము, 5-8-1945. } కృష్ణమూర్తి వారణాసి, జనరల్ మేనేజరు.

ప్రజలు తండోపతండంగా వస్తున్నారు దీనికిదే సాటి

ఇదివర కెన్నడు తీయని గొప్ప పౌరాణిక చిత్రము

కృష్ణార్జున యుద్ధం (హిందీ)

సాహుమోడక్, పృథ్వీరాజ్, శోభనసమర్త నటించినది

వెల్లింగ్టన్- (మదరాసు)



మీ ఊపిరి తిత్తులను బలహీనపరచవద్దు

అశ్రద్ధచేయటంవలన దగ్గు ఊపిరి తిత్తులను, శ్వాసనాళములను దుష్టితికి తీసుకొనిపోగలదు. దగ్గులన్నిటికి కసన్ వజ్రాయుధము వంటిది కసన్ వ్యాధి మూలస్థానమును ప్రవేశించి కల్మషమును పోగొట్టి శ్వాసనళములను బాగుపరచగలదు. శ్వాసావయవములకు ఇది మంచి టానిక్‌గా పనిచేయగలదు.

కసన్

బ్రాంకైటిస్ ప్రారంభములోనూ, నిలువగానున్నప్పుడునూ, న్యూమోనియా, కోరింత దగ్గు, ఉబ్బసము, ఇంకా ఇతర శ్వాసావయ వ్యాధులకు అన్ని దశలలోనూ, వాడవచ్చును.

ది ఆంధ్రా ఫార్మ్యూటికల్ వర్క్సు లిమిటెడ్. బెజవాడ

ఉచిత బహుమతులు

రు. 10,000 ఖరీదు గలవి

2		
	5	
		8

అంతా సరియైన యెంట్రీలు పంపువారికి యివ్వబడును.

ప్రవేశరుసుములేదు ఇంటులో 9 గదులు కలవు.

ప్రతి వరుసగాగాని డయాగ్నల్సుగాగాని యెటుకూడిన మొత్తము 15 వచ్చేటట్లు ఖాళీగదులలో అంకెలు వుంచండి ప్రతి అంకె ఒకసారే వాడవలెను.

షరతులు:-(1) సాదాకాగితంమీద యెన్ని యెంట్రీలైనా పంపవచ్చు (2) యెంట్రీరుసుము లేదు (3) ఉచితబహుమతులు పొందుటకు ప్రతివారికి అవకాశముగలదు (4) బహుమతుల జాబితాయన్నూ పూర్తివివరములున్ను మీ సౌల్యూషనులు చేరినవెంటనే పంపబడును (5) సౌల్యూషనులలో మీపేరు, పూర్తి అడ్రసు కలిగి, స్టాంపు అంటించిన కవరు పంపవలెను (6) మేనేజరు తీర్పు ఖాయము. జాబులు యింగ్లీషులోనే వ్రాయవలెను.

మీ సౌల్యూషనులు దిగువ అడ్రెసుకు పంపుము.

Manager:— **UNITED SALES SERVICE,**
HALQA No. 47, LAHORE.

ప్యాసింగ్ షో సిగరెట్లు శ్రేష్ఠమైన టానిక్. అలసిన నరములను నేదదీర్చి ఆరోగ్యమును చక్కబరచును. అవి వాడితే పొగఫీల్చే ఆనందం అధికంగా అనుభవించెదరు.

ప్యాసింగ్ షో

10 సిగరెట్లు 3 అ.

శ్రేష్ఠమైన రకము ఆకు, ఆధునికమైన యంత్రములు, పొగాకును కలుపుటలో నిపుణులైనవారి ప్రతిభ, పరిశుద్ధమైన ఆరోగ్యసంస్థలో తయారు, యివన్నీ కలిసి ప్యాసింగ్ షో సిగరెట్లు కాల్చేవారికి ఆనందం సంతృప్తి కలిగించుటకు కారణభూతమగుచున్నవి.

PS/84

మద్రాసు కార్పొరేషను

ప్రయాణసౌకర్యాలు

మదరాసు, ఆగస్టు 8: మదరాసు కార్పొరేషను ప్రత్యేక సమావేశము నిన్న జరిగినపుడు మదరాసులో ట్రాము, బసు సౌకర్యాలు కావలసిన పక్షము ప్రభుత్వం వారికి తెలిపితే తప్పనిసరి తీసుకోవడంకుటకు అవసరమైన తెల్పుచు, ట్రాములు, బస్సులు, జట్కాలు, ఎలక్ట్రిక్ రైలు నలు ఎక్కువ చేయాలని కోరుచు, తీర్మానించబడెను.

నాయక్కలు రామలింగం పిళ్లెగారికి (తమిళనాడు) జన్మాంతపత్ర పెంషనుకుటకి. సి. లక్ష్మణస్వామి మొదలియారుగారు ప్రతిపాదించగ అంగీకరించబడెను.

కీ॥ శే॥ టి. రంగాచారిగారు

కార్పొరేషను సంఘం సాధారణసభ నిన్న సాయంకాలం జరిగినపుడు, ఒకప్పుడు కార్పొరేషనుపక్షమున నుండిన టి. బి. టి. రంగాచారిగారి మరణమునకు విచారం తెల్పుచు, తీర్మానమును పర్ గోపతి నారాయణస్వామి చెట్టిగారు ప్రతిపాదించిరి. శ్రీ. వెంకటస్వామి నాయుడుగారు బలపరచగ అంగీకరించబడెను

ఊరి పొరహద్దు సభాకార్యక్రమం నేటికి నిలిపే మూలని ఎన్. రాజగోపాలస్వామి గారు ప్రతిపాదించగ అంగీకరించబడెను.

కంట్రోలు శిక్ష

వైస్రాయుపు వీధి ఇరుకువర్తకులను పి. ఎం. ఆర్కుగంచెట్టి, మేనేజరు గోపాలయ్యంగార్లు 'గాంధీపురం' విక్రయింప నిరాకరించినందుకు రూ 800, రూ 100 జరిమానా ప్రెసిడెన్సీ మేజిస్ట్రీటుగారు విధించిరి.

ఇండియన్ బ్యాంక్ లి.

హెడ్డాఫీసు:
"ఇండియన్ బ్యాంక్ బిల్డింగ్సు"
నార్తుబీచిరోడ్, మదరాసు.

లోకల్ ఆఫీసులు:
యెగ్మోర్, ట్రిప్లికేన్, మైలాపూరు, త్యాగరాయనగర్, మౌంటురోడ్డు, పరశువాకం. బొంబాయిలోను, మద్రాసు ప్రెసిడెన్సీలో అన్ని ముఖ్యమైనవన్నలాల్లో బ్రాంచీలు నడ్ఆఫీసులు కలవు.

జారీచేసి, చందా వేయబడిన

మూలధనము	రు.	60,00,000
చెల్లించినమూలధనము ..		33,66,622
రిజర్వుఫండు ..		35,00,000
30-6-45 తేదీకి డిపాజిట్లు		12½ కోట్లు

అన్నిరకముల బ్యాంకింగు వ్యాపారము చేయబడును

వివరములకు బ్యాంకు యే ఆఫీసుకైనవ్రాసి తెలిసికొనవచ్చును.

ఎన్. గోపాల అయ్యర్,
శెక్రటరీ.

B.N 101.

ఉచితము
నిజమైన చేతిగడియారము

మా స్టాండర్డు న్యూ గోల్డు వ్యాప్తివరచుటకు. ప్రస్తుతం ఒకఫ్యాన్సీగాజులు, బొంబాయిఫ్యాషన్ 2 పుంగరాలు. బాకెటులో ఒక మెకగొలుసు, ఒకజత చెవిపోగులుగల ఒక వాంపిల్ సెట్టు-అన్నిటుంచి డిజైనులుగలవి యీరకెషన్ తీసివేయక ముందే వ్రాసికొనువారికి యివ్వదలచినాము.

ఒక నిజమైన చేతి గడియారం - స్విస్ తయారింపు-10 ఏండ్లు గ్యారంటీ గలది. మా యేజన్సీ షరతులప్రకారం యేజంట్లకు పుచితంగా యివ్వబడును. వెంటనే వ్రాసికొనుము. 4 (2-150)

UNITED TRADERS, P.B.190, CAWNPORE

FOR BEST
EXTRA QUALITY
SCISSORS
KNIVES
&
CUTLERIES
WRITE TO -
S. AHMED ALY,
16, VENKATACHALAM MUDALY LANE
P.T. MADRAS.

కర్నూలు జిల్లా ఆహారస్థితి

కర్నూలు, ఆగస్టు 8: జిల్లా ఆహార కమిటీ సమావేశం ఎం. రంగప్ప బంగార (కలెక్టరు) గారి అధ్యక్షతను నిన్న జరిగింది. ఆళ్లగడ్డ ఎం. జే. స్వాయుయల్ గారు 1, 2, 3 రకాల వరిధాన్యాన్ని కష్టపడి సేకరించగలిగినప్పటికి 4 వ నెంబరు వడ్లను ప్రజలు కొనడంలేదు. మనం వీటిని కొనకుండా ఉంటే పోసుంటుంది, దీనికి ధర తగ్గించడం మంచిది అన్నారు. బోర్డుకు ఈ సలహా ప్రకారం వ్రాయడానికి కలెక్టరు అంగీకరించారు. జనాబ్ యు. కే. అబ్దుల్ ఖాదర్ గారు ఇలా చెప్పారు: ధాన్యసేకరణ విభాగంలో లోటీలు ఉన్నవి. నిర్బంధించి రైతులదగ్గర నుంచి వసూలుచేయవలసి వచ్చినందుకు వగస్తున్నాము. ప్రభుత్వవారు ఎక్కువ ధరకు కొని, తక్కువ ధరకు స్టోర్సుకు అమ్మవలసి వచ్చింది. ఇంత కష్టపడి వసూలుచేసినా, నూటికి 58½ భాగమే వసూలు అయింది అని అంటే సేకరణవిధానంలోనే లోపముండాలి. ఆదికాక, రైతులు ఈసారి యివ్వలేని పరిస్థితి యింకోపాలు నాతో పాటు తోడుగా పెల్లించవలసి ఉంటుంది. ధాన్యం సేకరించేవారు పెల్లినప్పుడు రైతులు లేకుండా ఉండటం, మళ్లీ పెల్లినప్పుడు, అలదు అమ్మివేయడం యిలాంటివి జరుగుతున్నవి. జిల్లా అన్ని ముఖ్య కేంద్రాలలోను స్టోర్సు తెరవమని ఒక్కొక్కరిని నియమించి అతనికి సరుకు ఇవ్వవలసిన వారి పేర్లను ఇస్తే రైతులు స్వయంగా వచ్చి సరుకు యిచ్చి పైకం తీసుకొని పోతారు. ఈ డిపోలు ప్రతిగ్రామానికి 2 మైళ్లకు లోపుగా ఉంటవి. జిల్లాలో ఇలాంటివి 49 పనిచేస్తవి అని అన్నారు. దీనికి బదులు చెబుతూ ఒక రైతు తాను యివ్వవలసిన ధాన్యాన్ని ఒక నాలుగు ఇవ్వకపోతే అతన్ని మరుసటి సాలున పారబాకి అవగడం నిర్బంధించినట్లే అవుతుంది అనీ ప్రస్తుతం ఆదరణలో ఉన్న విధానానికి యింకా వ్యవధి ఉన్నందున, ఆవ్యవధి అయేదాకా మరేమీ చేయడానికి వీలులేదు అనీ కలెక్టరు అన్నారు.

నంద్యాలలో 5 వేల బస్తాల పత్తిగింజలు నిలవ ఉన్నవి. వీటిలో 12 వేల బస్తాల సరుకు పనికిమాలినది. మిగిలిన 38 వేల బస్తాలు ఎనుమతికి తయారుగా ఉన్నవి. వీటికి ఉత్తరువు ఇవ్వాలి సింది అని దేశపాండ్య సుబ్బారావుగారు అన్నారు. కర్నూలుజిల్లా కొరతజిల్లా అని అందరికీ తెలుసు. హుల్లీ ధాన్యాగవర్ మొదలయిన ప్రదేశాలనుంచి సరుకు తెప్పించుకొంటూన్నంగున, ఈ ఉన్న సరుకును ఎన్నటికి బయటికి పంపరాదు అని బీ. పి. శేషారెడ్డిగారు బదులు చెప్పారు. ఆళ్లగడ్డ ఎం. జే. స్వాయుయల్ గారు మాట్లాడుతూ, ఒక నంద్యాలలోనే 50 వేల బస్తాలసరుకు ఎలా చేరుకొందో తెలియకుండాఉంది. యింత సరుకూ అక్కడి పంటేనా? లేక బయటి నుంచి తెప్పించబడిందా? అని అడిగారు.

పత్తిగింజలు ఆహారవస్తువా? దీన్ని గురించి ఆహారకమిటీ చర్చించవచ్చునా అని కలెక్టరుఅడగ్గా, పత్తిగింజలు పశువులకు ఆహారవస్తువు కాబట్టి కమిటీ చర్చించవచ్చునని సభ్యులు తెలిపారు.

'కొరత జిల్లా' అని సభ్యులు తెలిపినప్పటికీ, కర్నూలు, బళ్లారి, అనంతపురం, నెల్లూరు, కడపజిల్లాలను 'మిగులు' జిల్లాలుగా ప్రభుత్వం పరిగణించింది. ఉత్తరువులపైన ఈ జిల్లాలలో రాకపోకలు ఏర్పాటు చేసుకోవచ్చును. పత్తిగింజలు జిల్లాకు ఎన్ని బస్తాలు కావాలో తెక్కలు తీసుకొన్న నిలవసరుకుకు ఉత్తరువులు ఇవ్వబడునని కలెక్టరు చెప్పారు.

రేషనింగ్ ప్రదేశాల్లోకి చికిత్సకోసం వచ్చే రోగులకు ఒకరోజుకు కావలసిన ఆహారధాన్యాన్ని తెచ్చుకోటానికి ఉత్తరువు ఇవ్వవలసిందిగా చోడవారిని కమిటీవారు కోరారు. జిల్లాకు ప్రస్తుతం ఇవ్వబడే నియ్యిటన్నుల బియ్యం కోటా నాలుగునరను, 2 వేల టన్నులకు హెచ్చింగాలి సిందని ప్రభుత్వాన్ని కోరారు.

పట్టణ వార్తలు

చరఖాసంఘం 2 అణాలనిధి

మదరాసు, ఆగస్టు 7: స్త్రీల చరఖా సంఘములను మదరాసు నగరంలో బలపరచుటకు 0-2-0 నిధిని వసూలుచేయుటకు సదరు సంఘంవారు నిశ్చయించిరి. 9-వ తేదీన అన్ని చరఖాసంఘ కేంద్రాలందు వసూలు జరుపబడును. జాతీయ పతాకము లుంచబడును. సుమారు 1000 కేవకుటుంబాలందుగల చరఖాను స్థాపించి జీవినోపాధి కల్పించుటకు యీ నిధి వసూలు చేయబడును కనుక విరివిగా నుండాలిమ్మని డా॥ కృష్ణబాయి నింబుకరుగారు విన్నవించుచున్నారు.

అంతర్వేదిలో 1900 ఎకరాల క్రొత్తసాగు

మదరాసు ప్రభుత్వంవారు సర్వశ్రీ కృష్ణ నీళ్లకు ప్రకారం గోదావరి పెంద్రలు డెల్టాలో అడ్డాలసరిహద్దు, మామిడి కుదురు కాల్వలను పెంచుటకును, కష్టపడి ఎకరానికి ఒక్కకాల్వకుండి అంతర్వేదివరకు ఎత్తచేసి 1900 ఎకరాలు క్రొత్తసేల సాగుచేయుటకును గూ 1,93,000 ఖర్చు మంజూరు చేసిరి.

కున్హను రాజా ఉపన్యాసం

మదరాసు ఫిలసాఫికలు అసోసియేషను వారి యాబహుమాన్యమున 8-వ తేదీ సాయంకాలం పచ్చయ్యప్ప కాలేజీలో డా॥ సి. కున్హను రాజా ఎం. ఎ. గారు "ఆర్యుల మూలసూత్రాలలో విభేదాలు" గూర్చి ఉపన్యసింతురు. ప్రఫెసరు పి. ఎస్. శ్రీనివాసాచారిగారు అధ్యక్షతవహింతురు.

భిక్షుక వసతిగృహం

కార్పొరేషనువారు ఏడాదినుండి నిర్వహించుచున్న భిక్షుక వసతి గృహం వార్షిక నివేదికయందు యిట్లు తెలుపబడెను:-ఇది 6 గురితో ప్రారంభమయి యిప్పుడు 178 నివాసులు గలరు. 98 గురు నయమయి పంపివేయబడిరి. 19 గురు చనిపోయిరి. కమిషనరు పేదల నిధినుండి 2.08 లక్షలు ఖర్చుచేసి సౌకర్యము లేర్పరచిరి. క్రొత్త భవనం కట్టినాక 340 మొగవారికి, 60 స్త్రీలకు సౌకర్యముండును.

ఈ వసతి ఏర్పాటుచేసినాక, పూరులోకి రోగిష్ఠులను సుష్టివారు బయటనుండి రావటం తగ్గిపోయిందని హెల్త్ ఆఫీసరు తెలుపుచున్నారు.

పేదల నిధి

కార్పొరేషను కమిషనరు పేదలనిధికి పెదంబూరు సర్కారు యజమాని రూ 1135-15-3 ఒసంగెను. 6 వ తేదీనరికి మొత్తం రూ 2,11,162-6-9 వసూలయింది.

కార్పొరేషను

కార్పొరేషను వర్క్సు, ఆర్థిక స్థాయి సంఘంవారు సుబ్రతీరాన 4 మరుగు దొడ్లు కట్టుటకు రూ 74,800 మంజూరు చేసిరి.

గోడ్లు, కాలిపోక పట్టాలు కాంక్రీటు చేయుటకు రూ 3 లక్షలు ఋణం చేయుటకు కార్పొరేషనుకు ప్రభుత్వంవారు అనుమతినిచ్చారు.

తిరువళిక్కేణిలో గజపతిలాంగు వీధి యందు 20 పేద కుటుంబాలకు పరిపోవు పెడ్లు కట్టుటకు రూ 11,000 కార్పొరేషను కమిటీవారంగీకరించిరి. కృష్ణాంపేటలో ఉత్తరపాలెం మరమ్మతుకి రూ 45,000 మంజూరుచేసిరి.

కార్పొరేషను ఖర్చులు తగ్గించాలి

మదరాసు కార్పొరేషను బడ్జెటు అంచనాలను ప్రభుత్వంవారు సరిదూనిరి. కమిషనరు మూనవల్ప్రకారం రూ. 5.86 లక్షలు లోటు కనబడుచున్నది. నిబంధనలప్రకారం రూ. 1½ లక్షలు నిలువ యుండాలి. కనుక నిలిపేయదగ్గ నిర్మాణాలు నిలిపేసి ఖర్చులు తగ్గించుకోవడం మంచిదని ప్రభుత్వంవారు శిఫారసుచేసిరి. కనువృద్ధిత్వాలు పెంచుటకు అంగీకరించిరి.

అ. భా. చేనేత పారిశ్రామిక సంఘం

అఖిలభారత హాండులూము బోర్డు సభ్యులుగ, బట్టల వర్తక సంఘాధ్యక్షులను ఎం. ఎస్. అబ్దుల్ మజీదుగారిని ప్రభుత్వంవారు నియమించిరి. వీరు నాగపూరు సభకు వచ్చుచున్నారు.

పటాసు ప్రమాదం

వ్యాపారిపాడులో శనివారం నాడు మందుగుండు సామగ్రి కట్టు ప్రమాదము సంగు గాయపడినవారిలో మరియిద్దరు చనిపోయిరి. వీరితో మొత్తం 4 గురు చనిపోయిరి.

శ్రీ. రామస్వామి అయ్యంగారు (30) పరిగుబాలం నివాసి, ఇండో కమ్మలు న్యాంకు నుంచిస్తూ పొరపాటున పైనాలు తాగి ప్రమాదావస్థయందు జనరలు ఆస్పత్రియందు చేరెను.

కంట్రోలు శిక్ష

సి. చి. కృష్ణ బుకుడిపో పల్లిమర్చు కంపెనీ యజమానియగు సి. జి. మురుగేశ మదల్యారు, కోటాలేకుండా కాగితం ఉపయోగించినందున మదరాసు ప్రధాన మేజిస్ట్రేటుగారిచే రూ 25 జరిమానా విధించబడెను.

"సోషలిజం రాకతప్పదు"

వి.వి. గిరిగారి అభిప్రాయం

మదరాసు, ఆగస్టు 8.—

"అనేకమంది ప్రతికూలాభిప్రాయం కలిగియున్నా, యికముందు సోషలిజము (సమైక్యతా విధానం) సర్వత్రా అమలు జరుగక తప్పదు. బ్రిటిషు ఎన్నికలలో కార్మికుల విజయమే యిందుకు నిదర్శనము" అని వి. వి. గిరిగారు నిన్నసాయంకాలం మైలాపూరు రామకృష్ణమిషను ఇంజనీరింగు శాఖ విద్యార్థిసంఘ ప్రారంభోపన్యాసము నొసంగుచు తెలిపిరి. దీఫ్ ఎలక్ట్రికలు ఇన్స్పెక్టరు కరంటుగారు సభాధ్యక్షత వహించిరి.

"పర్ ఎం. విశ్వేశ్వరయ్యగారు అమెరికా వెళ్లకంబట్టి ఇండియాలో మోటారు పరిశ్రమ స్థాపించే ఉద్దేశం కలిగెను. దాని నమునరించి పేపరులు ప్లానింగు కమిటీ తరువాత సేర్పరచెను. దాని పని చాలవరకు పూర్తి అయింది. రిపోర్టు త్వరలో రాగలదు. ఇంజనీరింగుశాఖ విద్యార్థులు బాగా విద్య నేర్చుటకేగాక, మంచి పనివారుగా తయారు కావాలి.

రాజకీయ ఫెడరేషను యేర్పడకపోయినా, ఇండియాలో పారిశ్రామిక ఫెడరేషనుకి అవకాశం గలదని ప్లానింగు కమిటీవారు సూచించిరి. మనదేశంయొక్క భావి ఆర్థిక విధానం జాగ్రత్తగా నిర్ణయించి ప్రతివారికి పని సుఖజీవనం కలుగునట్లు చేయాలి" అని గిరిగారు తెలిపిరి.

ఆంధ్రసెనేటు ఎన్నిక

ఆంధ్రసెనేటునకు ఒకస్థానం ఎన్నికకు యీ దినమున ఏడుగురు అభ్యర్థులు నిలచిరి. రిజిష్టర్డు గ్రాడ్యుయేటులకు ఓటింగు కాగితాలు 13 వ తేదీన ఒసంగబడును. ఆగస్టు 28 తేదీ 4 గంటలలోగా తిరిగి పంపాలని రిజిస్ట్రారుగారు ప్రకటించుచున్నారు:

1. మద్దూరి కోదండరామ దీక్షితులు, ఛీమునిపట్నం 2. భావరాజు వేంకటకృష్ణరావు, మదరాసు. 3. యర్రోజు మాధవాచార్యులు, నూజివీడు. 4. రాణి మారేమండ రామారావు, గుంటూరు. 5. రాణి సాలి జి. క్రీమన్నాయుడు చౌదరి, గుంటూరు. 6. రాణి యల్లంరాజు సుందరరావు, ఒంగోలు. 7. శేషమల్ల రామచంద్రరావుగారు, మచిలీపట్నం.

బి. ఎస్. సి. టెక్నాలజీ

మదరాసు విశ్వవిద్యాలయంవారు బి. ఎస్. సి. టెక్నాలజీ డిగ్రీ తరగతి క్రొత్తగా నేర్పాటుచేసిరి. దీనికొరకు గిండీలో భవనం నిర్మించేవరకు ప్రభుత్వం వారి కెమిస్ట్రీయిలు ఇంస్టిట్యూటులో తరగతులు ఏర్పాటుచేసిరి. డి. ఎం. అమల్సానుగారు ప్రొఫెసరుగ నుండురు.

విదేశీ స్కాలరు షిప్పులు

మదరాసు ప్రభుత్వంవారు శిఫారసు చేసిన 106 గురు విద్యార్థులలో 49 మందినే కేంద్రప్రభుత్వంవారు విదేశాలందు ప్రత్యేక విద్య నేర్పుటకు పంప నిశ్చయించినట్లు తెలియుచున్నది. మరి 6 గురి ఖర్చు కేంద్రప్రభుత్వంవారు భరించెదరు.

అమెరికాకు ఆంధ్రవిద్యార్థి

అమెరికా సంయుక్తరాష్ట్రాలలో కెమికల్ ఎంజినీరింగు - ఉన్నత విద్యాభ్యాసము చేసేనిమిత్తము భారత ప్రభుత్వంవారు ఇటీవల పంప నిశ్చయించిన విద్యార్థులలో నిడమర్తి గోపాలకృష్ణగారొకరు. వీరు టెక్నాలజీ యం. యస్సీ. బొంబాయి కల్యాణ్‌లో కామని ఎంజినీరింగ్ కార్పొరేషన్‌లో ఇండస్ట్రియల్ కెమిస్టుగా పనిచేస్తున్నారు. త్వరలో అమెరికాపోయి తయారీ ఎరువుల విషయమై ప్రావీణ్యం సంపాదిస్తారు. వీరిదిరాజమండ్రి

శ్రీ నాగూరు స్మరణ

ప్రెసిడెన్సీకాలేజి విద్యార్థిసంఘ ప్రెసిడెంటు డా॥ శివూరుగారి ఆధ్యక్షతన శ్రీ॥ శ్రీ॥ నాగూరు స్మారకసభ జరిపిరి. డా॥ బి. వి. జేగారు విద్యార్థుల పైరక్టరు ఉపన్యసించిరి.

క్రిస్టియనుకాలేజి విద్యార్థులు నాగూరు 4-వ వర్ధంతి కరదినమున ప్రత్యేకప్రార్థనలు జరిపి, డా॥ ఆనందమయ్యగారి అధ్యక్షతను సాయంకాలం సభ చేసిరి.

బట్టల హాకరుకు జరిమానా

మదరాసు, ఆగస్టు 7. టంకశాలవీధి నెం 2/32 గృహమున నివసించే యం. కృష్ణస్వామి అను హాకరు పెయిట్ కాలవీలో 5-8-45వ తేదీ పైకెన్న లేక బట్టలను అమ్ముచూ మనవారు బట్టల వర్తకుల కంట్రోలు ఉత్తరువు నాలుగవక్లాసు అతిక్రమించినందుకు రాజధాని ప్రధాన మేజిస్ట్రేటుచే యీ దినం రూ 25 జరిమానా విధింపబడెను.

గాంధి మహాత్ముడు

వార్ధాగాం, ఆగస్టు 6: గాంధి మహాత్ముడు ఆగస్టు 19 తేదీన సేవాగ్రామంనుండి పూనాకు బయలుదేరి వెళ్లెదరు. అచ్చట వారు దాదాపు మూడు వారము లుండునని తెలియు చున్నది. పూనాకి పూనా నుండియే వారు హైదరాబాదుకు వెళ్లవచ్చును.

మదరాసు రేడియో

ఆగస్టు 10 శుక్రవారం

(వి. యు. యం. 211 మీ.) ఉ॥ 8-30; మ॥ 1-0; వి. సుబ్బలక్ష్మి మ॥ 1-0 మహిళా మండలి (తెలుగు) మ॥ 2-10 సా॥ 7-15 వి. అంకయ్య సా॥ 4-30 పిల్లలకై తెలుగులో ప్రసారం సా॥ 5-30 రా॥ 8-15 శిష్టకృష్ణ మూర్తిశాస్త్రి రా॥ 8-0 "చెండితెర" తెలుగులో వి. స్వర్ణకామాక్షిచే పిలిచుల విమర్శ రా॥ 10-0 రికార్డులు.

మదరాసు 2. ఉ॥ 7-40; మ॥ 2-5 తెలుగులో వార్తలు. సా॥ 7-0 రసతరంగిని 7-15 గ్రామీయులకై తెలుగులో ప్రసారం. రా॥ 9-30 శ్రీ వి. హెచ్. వెంకటనారాయణచే తెలుగు హరికథ.

* * *

తిరుచినాపల్లి రేడియో

సా॥ 5-0 వి. రాధాకృష్ణన్ సా॥ 6-0 రా॥ 8-0 విప్పరట్టుపిళ్ల సోదరులు (నాగస్వరం) రా॥ 8-45 టి. వి. కృష్ణమూర్తి రా॥ 10-0 వరాళక్తి (తమిళకార్యక్రమం).

మదరాసు ధరలు

మదరాసు, ఆగస్టు 8:

వేరుసెనగ: (531 పౌ॥ బా॥ 1-కి ఎక్సుకోస్తా గిడ్డంగులు) క్రొత్తరకం మెషినవ్వు డిటో ఆఫీసుటెం 76-0-0. 77-0-0 వేరుసెనగనూనె (ఇంగ్లీషు కాండి 500 పౌను గంధి) 1-కి టెక్కురకం స్టాకుతేదు ఎక్సుపెల్లర్ (సేల్స్‌టాక్సుతో నహా) రు. 163-0-0 పెంకాయనూనె 38 పౌనుగల డబ్బా 1-కి 21-4-9 కొబ్బరి కాయలు (సిలోనురకం) 1100-కి 130-0-0 150-0-0: కెండారకం కొరదాచేరి 95-0-0: 105-0-0: ఆముదము (దిల్ డిటెరి) ఎక్సుపెల్లరు పర్ ఇంగ్లీషు కాండి 500 పౌనులగంధి 195-0-0 చక్కెర: కాన్పూరు 52-6-1 53-0-4.

బంగారు: వెండి: నేటి మధ్యాహ్నం 1 గంటకు నవరసు 1-కి (విల్లరదర) 54-0-0 పెట్టా బంగారు తులం 79 1-0. వీరువెండి తులము 100-కి (రెడ) 138-8-0 తులం వెండి 1-కి 1-6-6.

నూలుధరలు

మధురమిల్సు:— 20 నెం. బూడిదెరంగు (10 పౌ) రూ. 11-9-0. 40 నెం. బూడిదెరంగు (10 పౌ) 17-14-0. 60 నెం. బూడిదెరంగు (5 పౌ) 19-0-0. 80 నెం. బూడిదెరంగు (5పౌ) 25-0-0. కోయంబత్తూరు మిల్సు:- రం. 20½ కంబోడియా (10 పౌ) 11-10-0 40 నెం. కామదేను (10 పౌ) 17-14-0. 40 నెం. ఇతరరకాలు (10పౌ) 17-14-0. 60 నెం. కొబ్బరి మెడటరకం (5 పౌ) 19-0-0. 60 నెం. కొచ్చిన్ (5 పౌ) 19-0-0. 80 నెం. ఇతర రకాలు (5 పౌ) 25-0-0. 100 నెం. ఇతర రకాలు (5 పౌ) రూ. 32-8-0.

న్యూయార్కు దూదిమార్కాటు

న్యూయార్కు, ఆగస్టు 7

న్యూయార్కు దూది: అక్టోబరు 22.79 22.79 డిసెంబరు 22.33 / 22.83 జనవరి 22.77 / 22.77 మార్చి 22 82 / 22 82 మే 22.78/ 22 78 జూలై 22.51/22.51 అక్టోబరు 21.83/ 21 84 డిసెంబరు 21 83 / 21-84.

జనవరి	—	—
బిల్డింగ్ జాబితా		23.19
అక్టోబరు (గరిష్టధర)		22.82
(కనిష్టధర)		22 72

అక్టోబరు హాయిదా ధరలు

నేటిప్రారంభం చెల	22 81
నిన్న ..	22 84
నేటి ముగింపు చెల	22.79
నిన్న ..	22 82

WANTED IMMEDIATELY
A Y. M. C. A. TRAINED PHYSICAL Instructor and Drawing Master on a permanent basis on Rs. 25-1/1-35 excluding Dearness Allowance.
Apply before 15—8—45 to:
Manager,
5—8—45. P. V. R. H. M. SCHOOL, Ongole

ఆర్.సి
R.C
యింగువ

బెడ్ షీట్, టవల్స్ కొనువారికి
హెచ్చరిక
దీర్ఘకాలమున, గెట్టిచాయకు, నాగరికతకు, నాణ్యమునకు, నమ్మకమైనది.
వళనియప్పవీవింగు ఫ్యాక్టరీ
కరూరు, (S. I.)
కొందరు వ్యాపారులు మా వాయలను అనకరించి తక్కువగుణమువస్త్రాలు తెలియుచున్నది. వాయలను కొనవచ్చును జాగ్రత్త తీసుకొనగలరు.

డి. ఎం. ఎం. స్పెషల్ జవ్వాది వత్తులు
(జవ్వాది వత్తులలో అగ్రగణ్యమైనవి)
రిజిస్టర్డు ట్రేడ్ మార్కు
ఆస్లోద కరమైనవి
మంచి పరిమళయుతమైనవి
అంటువ్యాధులను రానీయవు
దేవాలయములు, మసీదులు, చర్చీలలోని పూజలకు అవసరమైనవి. పవిత్రగదులలోను, వింగులలోను, వాహనములోను భోగకరమైనవి.
ఒకసారి వాడిన వీటిగుణము మీకే తెలియును.
24 తుకాల డబ్బి రు. 12/-
ఎం. ముద్దన్న అండ్ సన్సు,
పర్ ఫ్యూమర్సు.
158, అవెన్యూరోడు, బెంగుళూరుసిటీ.
బాబులు యింగ్లీషులో వ్రాయుము.

W. P. S. M. M. 1

స్థాపితము 1905
బావుటా మార్కు
తేయాకు
ఎమ్. హబీబ్ సేట్ అండ్ సన్సు పి. టి. మద్రాసు

మోటారిస్టులకు ఈ చిహ్నము లు అత్యంత నమ్మకమును సూచించును
GARGOYLE
Mobiloil
Mobilgas
స్టాండర్డ్-వాక్యూం ఆయిల్ కంపెనీ
(కంపెనీ వారి వారంటీ బాధ్యత పరిమితమైనది)

మీ అదృష్టంలో ఏమి వ్రాసియున్నది?

మీరు వక్ర సంవత్సరములోగా ఘటిల్లే శుభాశుభ సమాచారాలను అవి రానున్న సమయమున కంటే ముందే తెలుసుకోవలెనంటే నేనే మన కాగ్నుగూడ మీయొక్క అడ్రసు, ఎదోక ఫువ్వుయొక్క పేరూ వ్రాసి పంపండి. అంతే, ఇక మేము జ్యోతిష విద్యానుసారం మీకు రానున్న పన్నెండునెలలలో గలిగే లాభనష్టాలు, ఏ వ్యాపారంలో లాభమవుతుంది? రూపాయలు ఎట్లా దొరుకుతవి, దినవృత్తి ఎప్పుడు దొరుకుతుంది, నౌకరీలో అభివృద్ధి, సతీపుత్రుల సౌఖ్యమూ, ఆరోగ్యం, వ్యాధి, కుటుంబ ప్రయాణాలు, వ్యాజ్యం లేక పరీక్షలో సాఫల్యమూ, పెండ్లింగ్లి, భూమి లేక ఆస్తి వలని సుఖము, ఎవరితోనైనా క్రొత్త స్నేహము, లేక లాభము, వ్యాపారము, లాటరీ లేక ఏ అదృష్టవశాలుగానైనా ధనప్రాప్తి మొదలైన విషయాలను మీకాగ్నుగు చేసినదేనే లగాయతూ మన సంకల్పసంబంధాలు ఘటిల్లేవాటిని విపరీతంగా అనగా విపరీతముగా స్పష్టఫలము వ్రాసి కేవలం ఒక్కరూపాయి పారితోషికం వీ. పీ. ద్వారా పంపుతాము. పోస్టుఖర్చు వేరు. దురదృష్టాన్ని అదృష్టంగా మార్చుకోవటానికి ఉపాయం కూడా వ్రాసి పంపుతాము. అందువల్ల మన్చే కష్టాలను తప్పించుకోవచ్చును. ఒక్కసారి పరీక్షించవలసినదే తెలుస్తుంది మేము జ్యోతిషవిద్యలో ఎంతగట్టివాళ్లమైందీనీ! ఇది తప్పని ఋజువుచేస్తే ఇచ్చినకిమ్మతు డబ్బు వాపసుచేస్తాం. 4 (2-30)

SAT NARAIN JOTISH ASHRAM, (A. P. M.) Jullundar City.

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, No. 7, Thambu Chetty Street, G. T. Madras.